శ్రీ [illegible]

(శ్రీ) కొవ్వలి లక్ష్మీనరసింహారావుగారు.





1941

విషయసూచిక

శ్రీ సీతారామచంద్ర గ్రంధ భాండా
ప ట్టా ౧.
నిర్వాహకులు — శ్రీ పోతుకూర్తి వెం

౧

'మానవజన్మ అంటూ యెత్తిన తరువాత, మంచీచెడ్డా ఉచ్ఛమూ నీచమూ, అనేవాటిని కొంచం తెలుసుకోవాలి—అవిలేక పోయిన తరువాత, యిహ ఆమనిషి పశువుతో సమానం. నేనే మయినా గట్టిగా చెప్పానంటే, అదిగోనమ్మా, సవతితల్లి ఆరళ్ళు పెట్టింది. అని అమ్మలక్కలందరూ ఆడిపోసుకుంటారు. నాకెందుకులేని పోని గొడవ! మీకొడుక్కు మీరు చెప్పుకొంటే చెప్పుకొండి లేకపోతే మానుకొండి—'

అంటూ భర్తదగ్గర ఉపోద్ఘాతం ప్రారంభించింది సుందరమ్మ.

'ఎన్నిసార్లుచెప్పినా, వాడు పెడచెవిని పెడుతున్నాడు. నేనేం చేసేది?'

'ఇన్నికబుర్లు చెబుతారు. కొడుకును వాళ్ళయింటికి వెళ్ళడ మాన్పించలేకపోయారు. ఇంకెందుకూ!'

'వాడు నోటిమాటలతో వినడంలేదు—యిహ చెయ్యి చేసు కోవాలంతే—'

'వాళ్ళు మనకులంగాదు మనబంధువులుగాదు. ఎప్పుడో యెక్కడో కలిసి చదువుకొన్నారిద్దరూను. అంతేనా సంబంధం!'

'అవును అంతకంటె యింకేముంది!'

'అటువంటప్పుడు మనమాటంటే యింతలక్ష్యం లేకుండా ఎక్కడో ఆ అంతరబాంతర స్నేహితురాన్ని పట్టుకొని ప్రాకులాడడ మెందుకంట! మీరు కన్నతండ్రిఅవును. నేను ఎంతకాని సవతిత నయినా, తల్లినేనా!'

'అయ్యో! ఎందుకుగాదూ! తల్లితరవాత తల్లి అంతటిభాగ్య

'అటువంటప్పుడు మనకంటె అతనికా పరపాలమ్మ ఈ వేమిటి!'

'ముక్కువని నేనన్నానా?'

'అనకపోతే కొడుకు చేసినట్లల్లా వూరుకొంటున్నారు. అంత కంటే యింకేం కావాలి?'

'నేను ఊరుకొంటున్నానా?'

'ఊరుకోకపోతే అతనా విధంగా తిరగనే తిరగడు.'

'వాడ్ని నేనన్నిసార్లు చీవాట్లుపెట్టానో నీకేం తెలుసు?'

'పెట్టారు పెట్టకేం?'

'ఎందుకూ? ఈసారిచూడు, నీయెదుటనే ముఖం వాచేటట్లు చీవాట్లు వేస్తాను.'

'అతన్ని చీవాట్లువేస్తే నాకడుపు నిండుతుందా యేమిటి?'

'అదిగో, అలాఅంటే, మళ్ళీయిలా అంటున్నావు?'

'నాకేం గావాలండీ! నేనేం చెప్పినా మీకుటుంబ గౌరవానికీ, గౌరవానికీ చెబుతానంతే. మంచి వయసులో వున్నాడు యింకా పెళ్ళిపేరంటాలు కావలసి వున్నాయి ఈవయసులో అతనింత జులాయిగా తిరగడం మంచిపనికాదని చెబుతున్నాను.'

'అవునవును—'

'అవరపాలమ్మతండ్రి సెరుగుదురా!'

'సరి సరి—అనరయ్యను నేనొక్క పోవడమేమిటి?'

'అతనేంపని చేస్తాడు?'

'ఇదివరకు కోర్టులో ఉమేదోపని చేసేవాడు. భూములూ పుట్టలూకూడా వుంటూ వుండేవి. ప్రస్తుతం అతనిది బొత్తుగా లేని బేరం. తెలిసివున్న వాళ్ళను బేడా, పావలా అడిగి కాలక్షేపం [illegible]వుంటాడు. మనిషిమాత్రమూ బాకీకూడా వున్నాడు'

'చూశారా! అటువంటి గౌరవనీయుడితో మనవాడికి సహా [illegible] వాళ్ళయింటికి వస్తూపోతూ వుండడమూను' 'ఉవరన [illegible] [illegible]!'

'బాగుందని యెవరంటున్నారు.'

'మనవాడు తరుచు వాళ్ళయింటికి వెళ్ళి వస్తూవుండడమును చూచిన లోకులు లేమనకొంటారు?'

'పడుచు పిల్లయింట్లో వున్నప్పుడు ఏమయినా అనుకొంటారు.'

'ఆయింట్లో ఆతండ్రీ కూతురూ తప్ప యింకెవరూ వున్నట్లు కనపడరు.'

'అవును యింకెవరూలేరు.'

'మీరుమాత్రం యీవిషయమును కొంచం దూరంగా ఆలోచించి, కొడుకుకు తగిన విధంగా బుద్ధిచెప్పకొండి లేకపోయినట్లయితే, యిందుమూలంగా ముందుముందు చాలా చిక్కులు తటస్థిస్తవి.'

'అదేనేనూ చూస్తున్నాను. రెండుకొట్టి చెబుదామంటే, చిన్నవాడుకాడు—చితకవాడూకాడు. మెట్రిక్యులేషనుచదువుతున్నాడు వివాహమయితే, యీపాటికి యిద్దరబిడ్డల తండ్రి కావలసింది. పోనీ ఏదయినా సంబంధమును చూచి ముడిపెట్టేదామూఅంటే, బి. ఎ, ప్యాసయ్యే వరకూ పెళ్లే చేసుకోనంటాడు.'

'ఆవిషయం నేనూ వొప్పుకుంటాను. వివాహమయిందీ అంటే, యిక చదువు సున్న.'

'అందుకనే గదూ, ఎన్ని సంబంధాలు వచ్చినప్పటికీ యిప్పుడు కాదని పంపేస్తున్నాను—'

'వృద్ధిలోకి రావలసినకుర్రాడు. ఈసమయంలో గనక మీరు జాగ్రత్త వహించక పోయినట్లయితే చెడిపోతాడు.'

'అవు నవును—'

అని రామన్న పంతులు రెండవభార్యఅయిన సుందరమ్మతో మాటలాడుతూవున్న సమయంలో చలం అక్కడకొచ్చి—

'ఏమండినాన్నగారూ!ఎక్కడి కయినా వెళ్ళవలసిన పనుందా?' అని అడిగాడు.

'ఏం? ఎందుకూ?'

అని తండ్రితీక్షణంగా అడిగే టప్పటికి చలం తెల్లబోయినాడు.

'అబ్బే! యేమీలేదండీ! షికారుకు వెళుతున్నాను. చెయ్య వలసిన యింటిపని యేమయినావుంటే చేసి వెడదామని, అడుగుతున్నాను—'

'నువ్వుచెయ్యకపోతే యింటిపనులేమీ అడ్డిపోవుగాని, మేము చెప్పేమాట కాస్తంత వినడ మేమయినా వుందా? లేదా?'

'అదేం? అలా అంటున్నారు?'

'అనరయ్య యింటికి వెళ్ళడం మానమని యెన్నివిధాల చెప్పినా వినకుండా వున్నావు. కోపమొచ్చిందంటే నేను మనిషినిగానుసుమీ!'

చలం తిన్నగాడే వూరుకున్నాడు. సుందరమ్మ అతని ముఖం లోకి పరీక్షించి చూస్తోంది.

'ఏం? నేను చెప్పేమాటలు తలకెక్కడంలేదా యేమిటి?'

'అనవసరంగా అలా కోప్పడతారెందుకండీ?'

'అనవసరంగా కోప్పడుతున్నానా!'

'వాళ్ళయింటికి వెళ్ళినంతమాత్రాన తప్పేముందండీ! వరహాలమ్మ యెన్నటినుంచో నాతోచదువుకొన్నపిల్ల, అందువల్ల సావాసం కోసం అప్పుడప్పుడు వెడుతున్నాను.'

'ఆసావాసానికి అమృష్టిముండ తప్ప యింకెవరూ కనపించ లేదూ!'

'అలా తిట్టకండి నాన్నగారూ! తప్పు!'

'ఛీ! నోరుముయ్యి నాకునీతులునేర్పడానికి నువ్వెంతవాడివిరా! నోరెత్తావంటే పళ్ళురాలగొడతానుచూడు—మంచిగా యెన్నివిధాల చెప్పినా వినకుండావున్నావు. మనిషివైపుట్టాక, తలిదండ్రులమాట [illegible] యెందుకయినా పనికొస్తావా? ముష్టెత్తుకుపోతావుచూస్తూ [illegible]

'అకారణమయిన మీ కోపానికి అర్థం కనపడదు.

'అటువంటి బుద్ధితక్కువమాటలాడవద్దనే చెబుతున్నాను.'

'వరహాలమ్మ సరయ్య మనకు చేసిన ద్రోహమేమిటండీ?'

'ఆసంజాయిషీ అంతా నీతో చెప్పుకోవాలన్నమాట! వాళ్ళ యింటికి వెళ్ళకుండావుంటే ప్రాణంపోతుందా? ఆమెతో స్నేహం చెయ్యకపోతే చచ్చిపోతావా?'

అని శరయ్య అంటూవుంటే—

'అబ్బా! పోనిస్తురూ! అటువంటి పెద్దమాటలెందుకూ?'

అని సుందరమ్మ అంది

పోనిస్తూ యిటువంటి కానికొడుకులువుంటేమి లేక నేమి?'

'గాంగానేవుంది'

'బ్రాహ్మణ యింటపుట్టి బ్రాహ్మణవంశంలో పెరిగి, అశూద్ర సాహానంయేమిటి? ఎదుకు చెబుతున్నారా అన్నజ్ఞానం వుండాలి మనిషికి?'

చలం యేమీ మాటలాడలేదు. అన్నుడై తలను కిందికి దించేసుకున్నాడు

'ఎందుకూ!యీసారి వీడా సరయ్యగారి యింటికి వెళ్ళినట్లుగా తెలిసిందంటే, ఈ యింట్లో అన్నం పెట్టకు—అవతలకు పొమ్మను, తెలిసిందా?'

అని భార్యను హెచ్చరించి, రామన్నపంతులు వయిమీదకండువా వేసుకొని అక్కడనుంచి వెళ్ళిపోయినాడు.

చలానికి తండ్రి ఆడినమాటలవల్ల కళ్ళనీళ్లు గిర్రునతిరిగాయి. షికారుకు వెళ్ళడమును విరమించుకొని, తిన్నగా తనగదిలోనికి వెళ్ళిపోయాడు

చలం యెటువంటి శాంతస్వభావుడు! తండ్రి యెన్నిమాటలనా లెక్కరు మనలేదు పాపం! వినయం అతనికొండదానికి సూచింది

మెలుగుపెట్టింది—తండ్రిని అనవసరంగా పురిగొల్పి చీవాట్లు వేయించాను—కాని అలాచేయించక తప్పదు.'

అని తనలో అనుకొన్న సుందరమ్మ, వెంటనే చలం పడుకొని వున్న గదిలోకి వెళ్ళింది. అప్పటికతను తనమంచంమీద పడుకొని వెక్కి వెక్కి యేడుస్తున్నాడు. ఆవిషయమును గమనించిన సుందరమ్మ తెల్లబోయి. ఖంగారుతో అతని మంచంమీదకూర్చుని,

'చలం! చలం! అయ్యో! యేడుస్తున్నావా? మగవాళ్ళిటువంటి పని చెయ్యవచ్చునా?'

అని ఆమె పలికిన ఓదార్పువచనాలు మరింత దుఃఖమును కలిగించాయి. చంటిపిల్లవాడిలాగున అతడు తిరిగి వెక్కి వెక్కి యేడవడం మొదలుపెట్టాడు ఆమె అతనితలను తన తొడలమీద పెట్టుకొని, పమిట చెంగుతో అతనికళ్ళ నీళ్లు తుడుస్తూ—

'ఇదిగో! చలం! ఊరుకోవూ? నామాటవినవూ? ఒక్క—నువ్విలా యేడుస్తూవుంటే నేను చూడలేను. కోమలమయిన నీముఖం యెలా వాడిపోయిందో చూచుకో! అయ్యో! ప్రేమను కుమ్మరించే నీకళ్ళలోని కాంతి అంతరించిపోతూవుంది—'

అని ఆమె అనేకవిధాల ఓదారుస్తూందిగాని, అతని కామాటలవల్ల శాంతికలగడంలేదు సరిగదా, ఆమె తొడలపై తన శిరమును ఉంచడంకూడా అతనికి దుర్భరమయింది. వెంటనే ఆ తావునుంచి తన తలను తీసుకొని, అటువయిపు తిరిగి పడుకున్నాడు.

'తొడమీదినుంచి తల వలాతీసుకొంటావు—నేను చేసిన మహాపాపమేమిటి చలం! ఇదిగో ఒక్కసారి నావయిపు ముఖం త్రిప్పు—నేను మంచిమాట చెబుతాను—'

అని ఆమె బలవంతాన అతని ముఖాన్ని తనవయిపుత్రిప్పుకొంది. అతడు తనదుఃఖాన్ని తనలోనే దిగమింగి, కళ్ళ నీళ్ళుతుడుచుకొని, పినతల్లి ముఖంలోకి ఆశతో చూచాడు.

'మీనాన్నగారన్న మాటలకేనా యింతదుఃఖ మొచ్చిందీ?'

అతను మాటలాడలేదు

'వారిచాదస్తం నీకు తెలియదా? యేమిటి? వృద్ధాప్యం యెక్కువ యినకొద్దీ చాదస్తం యెక్కువవుతూవుంటుంది నిన్ననన్న మాటేమిటి? ఒక్కొక్కప్పుడు నన్నుకూడా యెలా తిట్టిపోస్తుంటారో నువ్వుచూడడం లేదూ?'

'నన్నెందుకు తిట్టిపోస్తారూ? నువ్వంటే వారికి చాలాయిష్టం'

'పిచ్చివాడా! నువ్వంటే మాత్రం యిష్టంలేదూ? చాదస్తంకొద్దీ ఒక్కొకప్పుడలా ఆగ్రహపడుతూ వుంటారుగాని, కతువల్లగాదూ అయిష్టం వల్లనూగాదు ముఖానికి స్నోరాసుకొని పౌడరద్దుకున్నావని మొన్నటికి మొన్న కొట్టడానికి సిద్ధమయినారు నన్నుచూడలేదు పట్టుమనిచూస్తే యిరవై యేళ్ళయినా నిండలేదు దురదృష్టం గుటు వంటి వృద్ధభర్తను కట్టుకొన్నానని, నా అందమూ—రాణుగులూ యెక్కడికి పోతాయి చెప్పు?'

అని అంటూవున్న సుందరమ్మ ముఖంలోకి చ[illegible]ం తీక్షణంగా చూశాడు. ఆమెనోటంట అటువంటి మాటలువినడాని కతనికదే మొదటిసారి. ఆమె తిరిగి చెప్పడం మొదలుపెట్టింది——

'డబ్బుందిగదా అని, మావాళ్ళు నాకీ రెండోపెళ్ళి ముసలి వరుణ్ణికట్టిపెట్టి, నాగొంతుకోశారు. తాము అరవైయేళ్ళముసలి తనంతోవున్నారుగదా అని అందరనూ తమలాగవుండమంటే యెలా వీలవుతుంది?'

'పోనీలే పిన్నీ! యేదో అయింది. వెళ్ళి నీపనిచూసుకో—'

అని ఆమెనక్కడనుంచి వెళ్ళగొట్టే నేవుద్దేశంతో అన్నాడు చలం కాని, ఆమె వెళ్లలేదు.

'షికారుకు వెళ్లవూ!'

'వెళ్లను—'

'లేచి ముఖమయినా కడుక్కో. కాఫీకాచి యిస్తాను. తాగుదువుగాని. కళ్లుయెలాఎర్రబడ్డాయో చూసుకో.'

అంటూ ఆమె అతన్నితిరిగి దగ్గరగా తీసుకోబోగా చలం ఆమెకటువంటిఅవకాశము నీయకుండా మంచంమీదినుంచిలేచి, అవతలకువెళ్ళిపోయినాడు.

సుందరమ్మ ఒక వేడినిట్టూర్పును విడిచి అతడు పడుకొని లేచిన మంచంమీద కూలబడింది. ఆమెహృదయంలో ఎందుకో చెప్పలేని ఆవేదన బయలు దేరింది.

౨

'దొడ్లోద ఒక బండెడుమన్ను దాకా తెచ్చావునాన్నా!' అని, ముఖంనిండా ఆవరించిన చెమటబిందువులతో తండ్రిదగ్గరకొచ్చి అంగి వరహాలమ్మ—

'అయ్యోరామా! నిన్ననవ్సరంగా యెంతకష్టపెట్టేస్తున్నానుతల్లీ!'

అని విషాదంతో అన్నాడు నరయ్య.

'మనయింటికి మనం చేసుకోవడంకూడా కష్టమేనాయేమిటి నాన్నా!'

'ఏంలాభం! మనం యింతాకష్టపడి, న్యాయంగా యిటుకలుచేసుకొని, గోడలుపెట్టుకొని, యిల్లుకట్టుకొంటే, ఏ అప్పులాళ్లువేసుకుపోతారో తెలియదు. ఇంతవరకూ యిది ఒక తాటాకుల పాకగాబట్టి, దీనిమీదికి ఏ అప్పులాడూ రావడంలేదు.'

'పోనీలేనాన్నా! మనకు ప్రాప్తవుంటేవుంటుంది. లేకపోతే పోతుంది. అందుకని, యీ తాటాకులపాకలో యెంతకాలమని అవ

స్తలు పడతామా? గాస్తగట్టిగా వర్షం కురిసిందంటే ఆశలేదుగదా! ఆ వర్షమంతా యింట్లోనేవుంటుంది.'

'అవునుమరి—ఆ మాటకూడా నిజమే?'

'కలపకోసుకున్నాం—పెంకులు సిద్ధంగావున్నాయి. ఇహాకష్టపడి ఈ యిటికలుకూడా తయారుచేసుకొన్నామంటే, వచ్చే, వర్షాకాలానికి మనయిల్లే తయారయిపోతుంది,'

'సరేకానియ్యి తీరా ప్రారంభించిన పనిపూర్తిచెయ్యకుండా యెలావుంటాము?'

'మరయితే, కాలవనుంచి నీళ్లుతెచ్చి ఆమట్టంతా తడిపెట్టమన్నావా? యిదివరకిటిమట్టే, యీ మట్టీకలుస్తే మనకు కావలసినన్ని యిటికిలవుతాయినాన్నా? యికమట్టి తవ్వవలసినపనిలేదు— కాలవకెళ్ళివస్తాను.'

'వెడుదుగానిలేతల్లీ! కొంచంసేపుకూర్చుని, విశ్రాంతితీసుకో. కోడికూతలోలేచావు, ఇప్పటికి పన్నెండు గంటలయింది. ఇంతవరకూ నువ్వుచలిదన్నమయినా తినలేదుకదూ?'

'తింటానునాన్నా! నీళ్లుతెచ్చాక తింటాను.'

'నామాట వినవమ్మా! పొద్దుతిరిగిపోయింది. శోషొస్తుంది. కాస్సేపుకూర్చుని—ముందుగా అన్నంతిను.'

అని తండ్రిగట్టిగా చెప్పినమాటకు వరహాలు కాదనలేకపోయింది. ముఖాననిండిన చెమటబిందువులను పయిటచంగుతో తుడుచుకొని, తండ్రికి చేరువలో కూర్చొంది.

'నాలుగురోజులనుంచి చలంమన యింటికే రావడంలేదునాన్నా'

'వాళ్ళనాన్నగారొద్దన్నారేమో.'

'ఏం? ఎందుకొద్దంటారు?'

'మనం నిరుపేదలం—కాపులం. వారుశ్రీమంతులు—బ్రాహ్

ణులు—అటువంటి గౌరవనీయులు మనతో సావాసం చేస్తే. వ కి అగౌరవం కాదా తల్లీ?'

'మొన్నటిదాకా, అతనూ నేనూ కలిసి ఒకే ఒళ్ళోనే గదా నాన్నా, పిఠాపురంలో చదువుకొన్నాము—'

'అయితే సరా తల్లీ! వారికీ మనకీ యేవిషయంలోనూ పోలిక లేదు.'

'చలం అటువంటి తారతమ్యాలను చూసే మనిషి కాదు నాన్నా!'

'అతను గాకపోతే, తలిదండ్రులు గాకుండా పోతారా అమ్మా!'

'మనం పిఠాపురంలో వుండేటప్పుడతను యెప్పుడూ మన యింటోనే వుండేవాడు. జ్ఞాపకం లేదూ! ఇద్దరమూ కలసి స్కూలుకు వెళ్ళేవాళ్ళం తిరిగి యిద్దరమూ కలసి వచ్చేవాళ్ళం—

'అప్పుడిద్దరకూ కూడా చిన్నతనం. అంతేగాకుండా రామన్న పంతులుగారు అతన్ని ప్రత్యేకం చదువుకోసం అక్కడో పెట్టారు అప్పుడతను సర్వ స్వతంత్రుడు. అప్పుడా తలిదండ్రులీ గోరస గ్రామంలో నే వుండేవారు గాబట్టి, అతన్ని అడిగే వాళ్ళెవరూ లేకపోయినారు ఇప్పుడలా యెందుకు కుదురుతుంది? ఓవయిపున చాంధసుడయిన తండ్రి మరోవయిపున సవతితల్లి—అతన్ని యిష్టప్రకారం నడవనిస్తారా?'

'పిఠాపురంలో వుండేటప్పుడే మనకు చాలా బావుండేది. కదూ నాన్నా!'

'ఆపిఠాపురం కాపురమే యింత చేటు తెచ్చింది తల్లీ! హాయిగా వ్యవసాయం చేసుకొంటూ యీ అగ్రహారంలో పడివున్నా ఈ పోయేది [illegible]గాకుండా చెయికుక్కల ఆశకు పోయాను—ఏదో వ్యాపారం చేసి, [illegible] చాలని చూశాను. పొలాలన్నీ కుదువబెట్టి, పిఠాపురం [illegible] వ్యాపారం [illegible] తుడిచిపెట్టుకు [illegible]

'విచారించడం మెందుకునాన్నా! ఎప్పటికేది జరగాలనో అది అలా జరుగుతూవుంటుంది.

'పోనీ అక్కడ నిన్ను చదువుకు పెట్టినందుకు, అదయినా కడ తేర్చగలిగానా? సెకండుఫారంవరకూ చెప్పించేటప్పటికే నావ్యాపార మంతా సర్వనాశనమూ అయిపోయింది. అ-తవరకూ తిరిగి స్వగ్రామం చేరుకోవడానికి బుద్ధిపుట్టిందికాదు.'

'చలం యిప్పుడూ రాజమండ్రిలో కాదునాన్నా చదువుకొం టున్నాడు?'

'అవును. అతని కేం? వాళ్ళనాన్న అతనికి బి ఏ వరకూ చెప్పి స్తాడు. ఇప్పుడు మెట్రిక్యులేషనుగాబోయి! యింకోనాలుగేళ్ళుకష్ట పడ్డాడంటే బి ఎ. అయిపోతుంది.'

'శలవలయిపోయాక, తిరిగి రాజమండ్రి వెళ్ళిపోతాడుగదూ!'

'మొన్ననేగా వచ్చాడు? ఇంకేమూడుమాసాలమాట!'

'అంతవరకూ చలం యిక్కడే వుంటాడుగదునాన్నా!'

'తలిదండ్రులున్న స్వగ్రామం! యిక్కడగాకపోతే యింకె' డుంటాడూ!

'అదే నేనూ అంటున్నాను.'

'సరేగానితల్లీ! యిక లేచినువ్వు అన్నంతిను నేనుతిన్నాను. నువ్వు తినకుండా పనిచేస్తూవుంటే నాకు బాధగావుంది.'

అని తండ్రి హెచ్చరించగానే, వరహాలు అన్నంతినడా లేచింది.

'ఆదినుంచీ అల్లారుముద్దుగా పెరిగినపిల్ల. అయితే [illegible] ఈనాడు అష్టకష్టాలూ పడుతూవుంది. కళ్ళారా చూస్తూ [illegible] యింకేమీ చెయ్యలేక పోతున్నాను. పెద్దితల్లి [illegible] ఆరుమాసాలనుంచి ప్రయత్నం చేసూంది. ఇంకో [illegible]

గాని పూర్తిగాదు. రెండుచేతులమీద యిల్లు పూర్తిచెయ్యడమంటే మాటలా?

మొత్తానికి నాతల్లి తలపెట్టినపని సాధించి తీరుతుంది. అనంతరం తను కష్టపడి కట్టుకొన్న యింట్లో వుండడానికి దానికి ప్రాప్తముందో లేదో యెవరుచెప్పగలరు?

ఈనా గుక్కెడు ప్రాణమూ యెగిరిపోయిందీఅంటే, నాతల్లి యీప్రపంచంలో యెలాబ్రతుకుతుందో యేమో, ఏమీ అర్థంగాకుండావుంది, దానికి యింకో రెండుక్లాసులవరకయినా చెప్పించడానికి శక్తిలేక పోయిందినాకు.

రెక్కలుపులిసి పోయేటట్లు దొడ్లో మట్టంతాతవ్వింది—నాతో సమానంగా కలపకోసింది—'

అనిసరయ్య తనలో తానేమేమో ఆలోచించుకొంటూ కూర్చున్న సమయంలో చలం అక్కడకొచ్చి—

'ఏంసరయ్యతాతా! తీరుబడిగా కూర్చున్నావు. సరహా ఏం చేస్తూంది?' అని అడిగాడు—

'వొస్తుంది రా నాయనా! అన్నంతింటూంది.' అని అతనితో అని—

'ఏంతల్లీ! చలం బాబొచ్చాడు—భోజనమయిందా?'

అనిసరయ్య లోపలవున్న కూతురుతో అనీఅనడంతోనే, ఆమె తింటూ తింటూవున్న అన్నమునువొదిలిపెట్టి, పట్టలేని సంతోషంతో అంటచేత్తోనే యివతలకొచ్చేసింది.

'అబ్బా! యెంతకాలానికి దయవొచ్చిందీ? వూళ్ళోలేవా యేమిటి చలం? మాయింటికి రావడంలేదూ? నామీద కోపమొచ్చిందా? కలపకోత అయింది చాలావరకూ యిటికెకాల్పుకూడా [illegible] నాలుగురోజులు, రోజుల్లో యిల్లుకట్టడం ప్రారంభిస్తాము.'

అని ఆమె అమాయికత్వ సంతోషం పొంగిపొర్లివస్తూవుంటే, అంది—

'అదేమిటితల్లీ! తింటూతింటూవున్న అన్నమును విడిచిపెట్టి అంటుచేత్తోవచ్చావా? చలంబాబు కూర్చుంటాడులే— వెళ్ళి అన్నం తినిరా!' అనినరయ్య అన్నాడు.

'ఉంటానులే—భోజనంచేసిరా వరహాలూ!' అని చలంకూడా చెప్పాడు.

'ఊఁహుఁ! చలందగ్గిరకూర్చుంటేనే, నేన్నంతినేది—లేకపోతే తినను—'

అని, అంటుచెయ్యి విదుపుకొంటూ వరహాలనగా—

'వెళ్ళునాయినా! వెళ్ళి ఒక్కనిమిషం దానిదగ్గరకూర్చో — ఒంటిగంట యింది ఇంతవరకూ అమ్మాయి, ఈ యిటుకపనీ—చేస్తూ అది యింతవరకూ చద్దిమెతుకులయినా తినలేదు—'

అని నరయ్య చలాన్ని బతిమాలాడు 'సరే—పద—అన్నం తిను—'

అంటూ చలం ఆమెచెయ్యిపట్టుకొని, ఆమెభోజనంచేసే తావుకు తీసుకువెళ్ళి కూర్చోబోతుంటే—

'ఛా! అదేమిటి కిందకూర్చుంటావా?'

అంటూ ఆమెఎడంచేత్తో ఒక చిన్న చెక్కపీటను తీసుకొచ్చి అతనికివేసి, కూర్చోబెట్టి తాను భోజనంచెయ్యడానికి కూర్చుంది.

'ఈవేళ మీయింట్లో కూరలేమిటి వరహాలూ?'

'నేనుచెప్పను.'

'ఏం?'

'ఎందుకూ? తినేవాళ్ళకయితే చెప్పొచ్చును.'

'తింటానుచెప్పు.'

'ఆ! తింటావు— మాయింటికే రావడం కష్టమయిపోయింది గాని, మాకూరలుకూడా తింటావు.'

'తీరికలేక రాలేదుగాని, ఈపూటమీయింట్లో ఏంవండు కొన్నారో చెప్పు'

'దొడ్లో మొలిచిన తోటకూరపులుసు. వేడివేడిగంజి—అంతే—మీవంటి శ్రీమంతులకిటువంటివి చెబుతేనవ్వుతారు.'

'ఎందుకూ?'

'ఇదేంతిండా అని.'

'శ్రీమంతులయిన వారింతకంటే యెక్కువ సుఖమనుభవిస్తారని యెవ్వరూ అనుకోకు వదినాలూ! నాకింకంటే, ఈపూటింట్లో, ఉప్పుపులుసుగంజితినే, మీకే యెక్కువసుఖముంది. నామాటనమ్ము.'

'నమ్మను'

'ఉన్నవిషయంచెప్పాను. నమ్మకపోతే నీయిష్టం.'

'మీయింట్లో యిప్పుడేం తక్కువ చెప్పూ—'

'అన్నీవున్నాయి సౌఖ్యమొక్కటే తక్కువ.'

'అదేంమాట'

'అంతే అన్నీవుండి, కావలసినంతడబ్బుంటేమాత్రం సౌఖ్యము శాంతి యెక్కడనుంచి వస్తాయి? మనశ్శాంతిని చెడగొట్టడాని కెప్పటి కప్పుడే యేవేవో గొడవలుంటాయి.'

'ఈవేళ అలాఅంటున్నావేం! మీయింట్లో యేమయినా గొడవలొచ్చాయా!'

'మాయింట్లోనే, మాయింటిని గురించేగాదు నేను చెబుతూ [illegible] సాధారణంగా, కలిగినవారి అందరయిళ్లల్లోనూ జరిగే [illegible] ఎవరిమట్టుకువారికి, ఎప్పటికప్పుడు ప్రతీ [illegible] వుంటాయి. వారిమనసులు

కల్లోలపెట్టడానికి. లోగా విషయము చెబుతున్నానంతేగాని, ప్రత్యేకించి మాయింటి గొడవలు గురించి నేను చెప్పడంలేదు వరహాలూ!'

'సరే! ఆగొడవంతా మనకెందుకుగాని, ఈనాలుగురోజుల నుంచీ నువ్వు మాయింటికెందుకు రావడంలేదూ? నాకంటికే మకు కనుపించడం లేదూ!'

'చెప్పానుగా తీరికలేకనీ!'

'తీరికలేకపోవడాని కంత తొందరపను లేమున్నాయీ! మీ యింటిపనులన్నింటినీ మీనాన్నగారే చక్కబెట్టు కొంటారుగా'

'అవునులే అయినప్పటికీ ఒక్కొక్కప్పుడు నాకూ పనివుంటూ వుంటుంది'

'శలవలయిపోతే మళ్లీ రాజమండ్రి చదువుకు వెళ్ళిపోతావు. యిక్కడవున్నా నాలుగు రోజులయినా, రోజూ కంటికగుపించవా యేమిటి!'

'అలాగేగాని, మీయిల్లెంతవరకూ వచ్చింది?'

అని అతిడామెను పైవిషయాన్నుంచి మరపించే వుద్దేశంతో అన్నాడు.

'నువ్వు నీచేతులతో స్వయంగా యింటిప్లాను గియ్యడము— మాప్రయత్నం కొనసాగక పోవడమూనా చాలు! మానాయన గుమ్మాలు, కిటికీలు అలమార్లు అన్నీ తయారుచేశాడు. నేను సాయం చేసినమీదట యింటివాసాలుకూడా కోసేయడం అయిపోయింది. పెంకుకాల్చాము వెదురు చీల్చాము. ఇకనాలు గయిదు రోజులలో యింటికి కాల్చడంకూడా అయిపోతుంది—ఇంకేముంది! పునాదులు తవ్వడము—గోడలుపెట్టడము—నువ్విక్కడ వుండగానే యిల్లుకట్టడం అయిపోతుంది. గృహప్రవేశం నువ్వుండగానే జరగాలని తొందర పడు తున్నాడు............'

అని వరహాలు అన్నంతినడమును మరచిపోయి ఆనందో ద్రేకంతో చెబుతూవుంటే—

'అయ్యో! వెర్రిపిల్లా! ముందు అన్నంతిను—ఆకబుర్లు తరవాత చెబుదువుగాని—'

అని అతడు హెచ్చరించాడు. ఆమె సిరులొలికించే తనకళ్ళతో ఒక్కసారి నవ్వులు గుమ్మరించి, తిరిగి భోజనం చెయ్యడాని కుపక్రమించింది.

3

'ఈ గుండాపిడ్గకాలంలో నాలాంటివాళ్ళు అసలు ఒక్క కూడదు తినకపోతే సరి—అని అంటే ఆయాసం—ఎలాచచ్చేది—'

అంటూ, భోజనానంతరం వీధి అరుగుమీద పడుకొని, ఆయాసంతో మూలుగుతున్నాడు రామన్నపంతులు. సావిట్లో మాత్రం ఒక దీపం వెలుగుతూవుంది అతను పడుకొనివున్న అరుగుమీద చీకటిగా వుంది.

అప్పుడు సుందరమ్మ సావిట్లోని లాంతరును వీధిగుమ్మంలో పెట్టి—

'ఎనిమిది గంటలుకూడా దాటిపోయింది చలంయిల్లు చేరుకో లేదు చూశారా!' అని భర్తతో అంది.

'తగులడనియ్యవే. వాడియిష్టమొచ్చినట్లు తగులడనియ్యి—నేనేం చెయ్యను!'

అని మూలుగుతూ అన్నాడు రామన్నపంతులు.

'అన్నంతిని, మధ్యాహ్నమనగా బయలుదేరాడు. భయభక్తులున్న మనిషయితే, యీవిధంగా సంచరిస్తాడా అంట!'

'ఎక్కడికి వెళ్లాడంటావు?'

'ఇంకెక్కడికి వెడతాడూ! ఆసరయ్యగాడింటి దగ్గర వరహాలమ్మతో సరాగాలాడుతూ కూర్చున్నాడుట.'

'నీకెలా తెలిసింది?'

'దీపాలవేళ మనసౌఖర్ను పంపి, రహస్యంగాచూసిరమ్మన్నాను వాడే చెప్పాడీ కబురు.'

'వీడితో యిహానెలా చచ్చేది?'

అంటూ రామన్నపంతులు ఒకనిట్టూర్పును విడిచాడు.

'చేతగాకపోతే సరి.'

'ఏంచేయ్యను! ముఖంవాచేటట్లు నీయెదురుగానేనా చీవాట్లు పెడుతున్నాను. వాడికి బుద్ధిరావడంలేదు.'

'మీయందా అబ్బాయికి బొత్తుగా భయంలేకుండా పోయింది'

'ఇహా దవడశుద్ధి చెయ్యాలితప్ప అంతకంటే యింకేమీ కనపడదు.'

'అవసరమయితే అలాగు చెయ్యాలి. అంతేగాని, వృద్ధిలోకి రావలసిన కొడుకును ఆవిధంగా వొదిలేసుకొంటారా?'

'ఎందుకూ? వాడింటికి రానియ్యి. ఈవేళ ఏంజేస్తానో!'

'ప్రపంచకంలో అనేకమంది కొడుకులున్నారు. యిదేనావరస తండ్రిగారంటే గజగజలాడిపోతూవుంటారు. ఈ చలాని కదేమిటో తండ్రిగారిమాటంటేనే లక్ష్యంలేదు. లక్ష్యమున్నవాడయితే, మొన్న వాళ్ళయింటికి వెళ్ళొద్దని చీవాట్లు వేశారు. మానాడా? మళ్ళీ కొప్పదాట ప్రారంభించాడు. మధ్య నాలుగురోజులుమాత్రం అక్కడికి వెళ్ళడం కట్టిపెట్టాడు.'

'వాడు శాశ్వతంగా అగుమ్మం తొక్కకుండావుండే ఏర్పాటును నేనే చెయ్యగలను, ఎందుకెందుకని వూరుకొంటూ వుంటే వాడి ఆగడం మితిమీరి పోతుంది.'

అని అతడాయాసంతో కసువు పట్టుకొని దగ్గడం మొదలు పెట్టాడు.

'చెయ్యాలి. అతనికి ఒక్కసారి బుద్ధి వచ్చేటట్లు చెయ్యపోతే లాభంలేదు'

'అయితే నువ్వు భోజనం చేశావా? ఆపెద్దమ్మకోసం కనిపెట్టు క్కూర్చున్నావా?'

'ఎంతసేపని కనిపెట్టుక్కూర్చోనూ? ఇంతవరకూ చూసిచూసి యిప్పుడే రెండు మెతుకులు తిన్నాను.'

'మంచిపనిచేశావు - వాడికోసంఎప్పుడూకనిపెట్టుక్కూర్చోకు.'

'మీరింకా యీ అరుగుమీదనే పడుకొంటారా?'

'పడుకొంటాను కాస్త చల్లగాలి కొడుతూంది.'

అని అతడనగా సుందరమ్మ తనగదిలోకివెళ్ళి, నిలువుటద్దంలో ఒక్కసారి తన ముఖాన్ని చూసుకొంది జారిపోతూవున్న తలలోని మల్లెమొగ్గలను తిరిగి సరిగా సర్దుకుంది సొరుగులోనుంచి స్నోసీసాను తీసి, ముఖానికి రాసుకొని, ఆపైన పవుడరద్దుకొంది. పెట్టెలోనుంచి విస్త్రీచీరను తీసి కట్టుకొని, దానిమీద 'ఈవినింగ్ పారిస్' సెంటును పులుముకొని, పయిట సర్దుకొంటూ తిరిగి అద్దంలో చూసుకొంది — ఒక వేడినిట్టూర్పు విడిచి,

'అడివిని కాసిన వెన్నెల! ఎంతఅందమునంటే మొందుకు? ఎటు వంటి యౌవ్వనం ఉంటే యేం లాభం? నేను ఎంతగా ముచ్చటపడు తుంటానో—అంత నిరాశ అవుతూంది ఈనాయౌవ్వన సౌందర్యాల యొక్క అనుభవం నాకూ లేదు—మతిరులకూ లేదు—అడివిని కాసిన వెన్నెల—ఛీ! అడివిని కాసినవెన్నెల—'

అని ఆయౌవ్వనాంగి, ఎదురుగావున్న నిలువుటద్దంలో తన ప్రతి బింబాన్ని చూసుకొని, పదపదిసారు అనుకొని నిటూర్చుతకంచు

విడుస్తూవుండగా యింతలో ఏదో గల్లంతు వినపడింది—దబదబ చప్పుడు వినిపించింది. దానితో చలం యొక్క యేడుపుగొంతుక వినిపించింది.

ఆమెయిక అలస్యం చెయ్యలేదు. వెంటనే వాకిట్లోకివచ్చి చూసేటప్పటికి, రామన్నపంతులు, తన చెయ్యెత్తు కొడుకును చంటిపిల్లాణ్ణి కొట్టినట్లు, జుట్టుపట్టుకొని, వంచి, చావగొడుతున్నాడు. చలం కిక్కురు మనకుండా, ఆదెబ్బలను భరించలేక, కుమిలి కుమిలి యేడుస్తున్నాడు. సుందరమ్మ భర్తనువారించి, చలాన్ని యివతలగాలాగింది.

రామన్నపంతులు ఒగర్చుకొంటూ—

'నాకడుపున చెడబుట్టాడు వెధవ—ఇంతసేపటివరకూ యెక్కడకు వెళ్ళావురా— అంటే సమాధానమయినా చెప్పడు చూడు! సమయానికి నువ్వడ్డురాకపోతే, యీవేళ వాడి అంతుకనుక్కుందును' అని భార్యతో అన్నాడు.

'సరేలెండి. యిహావూరుకోండి. మీకు ఆయాసం మరింత యెక్కువై పోయింది—నువ్వు లోపలకు నడుచలం—'

అంటూ ఆమె చలంచెయ్యి పట్టుకొని లోపలకు తీసుకెళ్ళింది. రామన్నపంతులు ఒంటిమీద స్పృహలేకుండా గొడ్డులాగున మూలుగుతూ తన పక్కమీద పడిపోయాడు.

చలం తనగదిలోకివెళ్ళి, మంచంమీద పడుకొని, కళ్ళువాచిపోయేటట్లు ఏడుస్తూవుంటే—

'ఇదిగో! చలం! నామాటవినవూ? వూరుకోవూ!'

అంటూ, సెంటువాసనలతో గుబాళించే తనపయిటచెంగుతో అతని కళ్ళనీళ్ళు తుడిచింది సుందరమ్మ.

'నాతో యెవరూ మాటలాడొద్దుపిన్నీ! నన్ను ఒంటిగావుండనియ్యండి. నాలాంటివాడు బ్రతకడంకంటే, ఏఆత్మహత్య అయినా చేసుకొని చచ్చిపోవడం మంచిది—'

అని చలం చేతులతో ముఖమును కప్పుకొని దుఃఖించడం మొదలు పెట్టాడు.

'తప్పు. అటువంట మాటలనకు మరి మీనాన్నగార్ని నేను ఒప్పడతానులే.'

'ఒద్దు. ఏమీ వొద్దు.'

'లే అన్నంతిందువుగాని, నీకోసం వేడినీళ్లు కాచివుంచాను. స్నానం చేసిరా!'

'ఒద్దువిన్నీ! నాకేమీ వొద్దు.'

'అలా అనకుమరి.'

'నాకాకలిలేదు.'

'చూశావా? మళ్ళీ అదేమాటా? మీనాన్నగారి చాదస్తం నీకు తెలియనిదిగాదుగదా. ఎన్నిసార్లుచెప్పినా నువ్వావరయ్య యింటికి వెళ్ళడం మానేవుగాదని, ఆయనకు చిరాకువచ్చి వుంటుందంతే, పెద్ద కాలానికి తోడు, ఒంట్లో వ్యాధికూడా యెక్కువవడంతోనే ఆయనకు ఒక్కకోపం మరీ యెక్కువవుతూంది. నెమ్మదిమీద నేను ఆయన్ను మందలిస్తానులే మరిలే. చక్కగా వేడినీళ్ళు స్నానంచేసి, పెరుగువోసుకొని అన్నంతిని పడుకొందువుగాని.'

'ఒద్దువిన్నీ! నాకేమీవొద్దు నన్ను బాధపెట్టకు నీకు పుణ్యముంటుంది.'

'అదిగో అలాఅంటే నేనుఒప్పుకోను—ఈసంగతి తెలిసిందంటే మీనాన్నగారికి మళ్ళీ కోపమొస్తుంది. నామాటవినుమనీ—లేచిరా!'

అని ఆమె అతని గడ్డమును పట్టుకొని అనేక విధాల బ్రతిమాలింది. తండ్రికి తిరిగి కోపమొస్తుందన్నమాట చెవినిపడగానే, చలానికి కొంచం భీతికలిగింది.

'ఒద్దువిన్నీ! ఈసంగతి నాన్నగారికి తెలియనియ్యకు. నీగదిలోకి [illegible] వస్తావడుకో—'

'నువ్వన్నం తినకుండావుంటే నాకెలా నిద్దర పడుతుందిచెప్పు? పట్టుపట్టకు—లేచి ఆకలయినంత వరకే తిను.'

'నువ్వనవసరంగా బాధపెడుతున్నావు పిన్నీ!'

'ఏమయినా అను— నువ్వన్నంత తినకపోతే నేను ఒప్పుకోనేది లేదు.'

'నామనస్సేమీ బాగుండలేదు. నన్నెందుకు బాధపెడతావు పిన్నీ!'

'పోనీ, పెరుగు అన్నమూ కలిపి యిక్కడకు తీసుకొస్తాను. కొంచం తింటావా?'

'కానియ్యి—నీయిష్టమొచ్చినట్లు చెయ్యి—'

అని అతననడంలోనే, సుందరమ్మ వంటయింట్లోకివెళ్ళి, ఒక వెండి కంచం నిండా పెరుగూఅన్నమూ కలిపి తీసుకొచ్చి, చలంనోట్లో పెట్టి తినిపి చబోగా, అతడా కొంచు వారించి—

'ఎందుకు నేనేతింటానులే'

అని చలం ఆఅన్నమును రెండుముద్దలుతిని, యికవసరంలేదని మూతితుడుక్కో బోతూవుంటే, సుందరమ్మ అతన్ని నిర్బంధంచేసి ఆఅన్నము సంతటినీతినిపించింది

అనంతరం—

'తమలపాకులకు సున్నంరాసి తీసుకొచ్చేదా?'

అని ఆమె అడిగేటప్పటికే తనామె ముఖంలోకి తీక్షణంగా చూచేడు.

'నాకేమీ అక్కర్లేదు— నువ్వువెళ్ళి పడుకో' అన్నాడు.

'నేనంటే నీకింత అసహ్యమెందుకు చలం!'

'అసహ్యమేమీ లేదు.'

'నేను కాస్సేపు నీదగ్గరవుంటే నేరమా?'

'అక్కే! నేరమేమీ లేదు— పొద్దుపోయిందికదా అని వెళ్ళిపడుకో మన్నాను—'

'నీదగ్గిరకూర్చుంటే నాకెంతో ఆనందంగా వుంటుంది చలం! కొంచం నేను కూర్చోనియ్యవూ?'

అంటూ ఆమె అతను పడుకొన్న మంచం మీదనే, అతనికి చేరువగా కూర్చుంది. ఆమెయొక్క మాటల తీరుగాని, చేష్టల భావం గాని, అతనికేమీ అర్థం కావడంలేదు.

'మీనాన్నగారికి కోపమొస్తుంది. అనరయ్య యింటికివెళ్ళడం మానెయ్యి చలం! ఏం?'

'నేనీవేళ అక్కడకు వెళ్ళినట్లుగా వారికెలా తెలిసింది?'

'మధ్యాహ్నంనుంచీ యింటికిరాక పోవడంవల్ల వారలా అను కొని వుంటారు—'

'అంతేనా!'

'లేకపోతే ఎవరయినా నువ్వక్కడవుండడము చూచి, ఆయనతో చెప్పివుంటారు.'

'అనరయ్య చేసిన అపచారమేమిటివిన్నీ! నన్నక్కడకు వెళ్ళొద్దని యింతకట్టడి చెయ్యడానికి కారణమేమిటి?'

'ఏమ్మంది? వారికులం వేరు—మనకులం వేరు. వాళ్ళహోదాకు మనహోదాకూ చాలా తేడావుంది. వాళ్ళుగర్భదరిద్రులు—శూద్రులు. మనం శ్రీమంతులం బ్రాహ్మణులం. తరుచునువ్వు వాళ్ళయింటికి వెడుతూవుంటే, మనకు అగౌరవమని, మీనాన్నగారి వుద్దేశం. [illegible] నేనిన్నక్కడకు వెళ్ళొద్దంటూరు— పోనీ మానెయ్యకూడదా [illegible]! అనవసరంగా మీనాన్నగారి మనస్సుకు నొప్పికలిగించడ [illegible]!

[illegible] అతడొక నిట్టూర్పును విడిచి—

'కుల గోత్రాలలో యేముంది పిన్నీ వాళ్ళవరహాలూ, నేనూ సావాసంగా పిఠాపురంలో చదువుకొన్న విషయం నీకున్నూ తెలిసిందే! అప్పటినుంచీ ఆ అమ్మాయి నేనంటే ప్రాణంధారపోస్తుంది. ఆమెయొక్క మంచిగుణాలుచూస్తే నాకూ ముచ్చటవుతుంది ఇంత వరకూ చదువునిమిత్తం రాజమంద్రంలోనే వుండిపోయినాను. ఇక్కడ వున్నప్పుడయినా ఆమెను చూడకుండా వుండలేను.'

సుందరమ్మ మాటలాడలేదు.

'అంతేగాకుండా, వాళ్ళయింటికి వెళ్ళినంత మాత్రంచేత, మనకులం చెడిపోతుందా? మనగౌరవంపాడయి పోతుందా? నేను వాళ్ళ యింటికి వెడితే, అక్కడఅన్నం తింటున్నానా? నీళ్లుతాగుతున్నానా? ఆమెయొక్క సుందరముఖ పద్మంగాంచి, క్షణమాత్రకాలం ఆమెతో మాటలాడడానికితప్ప, నేనెందుకూ అక్కడకు వెళ్ళడంలేదే!'

అని చలం చెబుతూవుంటే, సుందరమ్మ పట్టలేనిహృదయవేదనను అనుభవించడం మొదలుపెట్టింది

'పిన్నీ! నేనిలా అన్నానని నాన్నగారితో చెప్పకేం! నీతో గాబట్టి మనసు లోవున్నదానిని చెబుతున్నాను.'

'నాకేంగావాలి? నీమాటలనుబట్టిచూస్తే. నీకూ మీనాన్న గారికీ కక్ష పెరిగేటట్లు కనుపిస్తుంది. కానియ్యి—నేనేంచెయ్యగలను. మీరూ మీరూ చూసుకోండి.'

అని చెప్పేసి, సుందరమ్మ తనగదిలోకి వెళ్ళిపోయింది. చలం కళ్లుమూసుకొని పడుకున్నాడు—కాని అతనికి నిద్దరపట్టిందిగాదు. అతని హృదయాకాశంలో ఏవేవో ఆలోచనలు పరుగులెత్తడం మొదలుపెట్టాయి.

ఆమెకేమీ తోచలేదు— తిరిగి నిలువుటద్దం దగ్గరకు వెళ్ళి నిలుచుంది — తన ప్రతిబింబాన్ని తానే చూచుకొని ఆవేదనను పట్టలేక పోయింది.

ఆదీపం వెలుతురులో, సన్నని నాయిల్ జాకెట్టులోనుంచి, ఉబికి అద్దంలో ప్రతిబింబితమవుతూవున్న, యౌవ్వనపు పొంగులు ఆమె, తన చేతులతో తానే స్పృశించుకొని, చెప్పలేని, ఊహించుకోలేని బాధను దేనినో అనుభవించడం మొదలుపెట్టింది. ఆమెకు శరీరమంతటా అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లుతూవున్నట్లుగా అయింది.

'ఛీ! భగవంతుడు నాకీ సౌందర్యాన్ని యెందుకిచ్చినట్లు' అనుభోగ్యంగాని, యీ యౌవ్వనాన్ని యెందుకు ప్రసాదించినట్లు!'

అని ఆమె తనలో తాననుకొని, ఆవేదన పడుతూవుండగా వీధి అరుగుమీద పడుకొన్న భర్త ఆ నిశ్శబ్దంలోనూ, దగ్గాడు.

'అబ్బా! ఈ తాపాన్ని నేనుభరించలేను — ఈ పాడుసంబంధము ఎందుకు చేసుకొన్నానో! దీని ఫలితం నాకు మరింత దుఃఖమును కలిగిస్తూంది—'

అనుకొంటూ ఆమె తెల్లటి పరుపుమీద కూలబడింది ముఖమల్ దిండును హృదయానికి హత్తుకొని, మరీమరీ బాధపడడం మొదలు పెట్టింది. ఆమెకింక ఆరాత్రి గడచేటట్లు కనుపించలేదు. కొంతసేపటికి మెల్లిగా కూర్చున్న చోటులోనుంచి లేచింది. ఏమీ ఆలోచించకుండా వీధి అరుగుమీద నిలుచుంది. ఆయాసంతగ్గించిగాబోలు భర్త గుఱ్ఱుపెట్టి నిద్రపోతున్నాడు. ఆమె తలలోని మల్లెపువ్వులు ఘుమఘుమలాడుతుండగా ఒక చల్లని వాయుతరంగమొచ్చి, ఆమెను మరింత మత్తును కలిగించింది. ఆమె యిక అక్కడ నిలుచోలేక పోయింది. నిండువెన్నెలతో నిండి

ప్రశాంతంగావున్న ఆ అరుగుమీద క్షణమాత్రకాలం నిలబడేవ దానికి కూడా ఆమెకు ప్రాప్తంలేకపోయింది. వెంటనే లోపలకుపోయి భర్త యివతలున్నాడన్న విషయమునుకూడా మరచిపోయి, తలుపు లను గడియవేసేసింది.

తిరిగి తనగదిలో కొచ్చింది. కాని అక్కడ ఆమెకు కాలు నిలవలేదు.

తిరిగి యివతలకొచ్చింది. ఆమెకు తెలియకుండానే, ఆమె కాళ్లామెనుచలంపడుకొనివున్న గదిలోనికి తీసుకెళ్ళాయి. ప్రశాంతంగా చంద్రమండలంలాగున ఉన్నచలం ముఖంలో కొక్కసారి చూచిం దామె. వెంటనే ఆగదిలో వెలుగుతూవున్న దీపమును ఆర్పేసి, అతను పడుకొన్న మంచంమీదనే తానుకూడా పడుకొంది. అప్పు డామెలోని ఆవేదన కొంచెం తగ్గుతూవున్నాట్లుగా కనుపించింది. కాని, గుండెలు వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టాయి.

ఆమె కళ్ళుమూసుకొని, అతనికి మరికొంచదగ్గిరిగా జరిగి పడు కొంది. ఆమె తనచేతిని అతనిమీదవేసి, అతన్నిదగ్గరగాపొదివిపట్టు కొంది.

'అబ్బా! చలం! యిప్పుడు నాకెంత ఆనందంగా వుంది! ఇటు వంటి దానికోసం నేనెంతకాలంనుంచి ప్రయత్నంచేస్తున్నానో నీకు తెలియదుగదా! నాకు తనివితీరేవరకూ, యిలాగ యిక్కడేపడు కోనియ్యి—

స్త్రీకి యౌవ్వనసౌందర్యాలున్నందుకు ఆమెకిటువంటి సంతో షంలేకపోయిన తరువాత, ఆమె బ్రతకడమెందుకూ!'

అని ఆమె తనలో అనుకొంటూ, ఆ విధంగా చలంయొక్క శయ్యాభాగ్యంలో అనిర్వచనీయమయిన ఆనందమును ఎంతసేపు అను భవించిందో యెవరికి తెలుసు?

అని ఆమె తనలో అనుకొంటూ, ఆ విధంగా చలంయొక్క శయ్యాభాగ్యంలో అనిర్వచనీయమయిన ఆనందమును ఎంతసేపు అనుభవించిదో యెవరికి తెలుసు?

అతనికి మెళుకువవచ్చింది. అనుగాఢంగా బంధించబడివున్న మృదహస్తాన్ని తెలుసుకొని, యెల్లా విడలించీ పారేసాడు. ఆమె వాళ్ళు ఝల్లుమంది. అతను లేచి కూర్చున్నాడు. అంతటాగాఢాంధకారమయం తనపక్కలో తనకు తెలియకుండా పడుకొన్న వ్యక్తి స్పృసించి చూశాడు! అదొక స్త్రీమూర్తి.

వెంటనే వొణుకుతున్న శరీరంతో మంచందిగాడు. కొంతసేపు అగ్గిపెట్టికోసం తడుముళ్ళాడి—అల మారులోవున్న దానినితీసి, తిరిగి ఆరిపోయివున్న దీపమును వెలిగించాడు. ఆదీపపువెలుతురులో ఆమె అతని తీక్షణమయిన ముఖంలోకి చూడులేకపోయింది. ఉన్న రాత్రె, ముఖమును కిందికి దించుకొని, వేగంగాకొట్టుకొనే గుండెలతో మంచంమీద కూర్చుంది. అతడామె ముఖంలోకి చూచి, సర్వమూ అర్థంచేసుకొన్నాడు—

'పిన్నీ! పిన్నీ! నువ్వేనా? యిదేమిటి? నీకేమయినా మతిపోలేదుగదా!'

అని అతడు ఖంగారులో అడిగాడు కాని, ఆమె మాటాడలేదు.

'అయ్యో! మాట్లాడవేమిటి పిన్నీ! నిన్ను చూస్తేనాకు భయమేస్తూంది. నేను రోజూచూస్తూవున్న పిన్ని నేను నువ్వు! ఎంతసేపు ఇంత పనికి పూనుకొన్నావు?

'ఆమె పలుకలేదు'—

'నేను నీకేమవుతాను—? నువ్వు నాకేమవుతావు— ఇదం కతెలానాయయంగావుంది. నీకిటువంటి దుర్బుద్ధిం ఎవరు

ఆమె వంచినతలను పయికయినా యెత్తలేదు.

'నాన్నగారేక్కడ?—'

అంటూ అతడు చరచర నడచి, తండ్రిలేపుకొచ్చే వుద్దేశంతో వీధిగుమ్మంవరకూవచ్చి, అతలుతీయడానికి గడియపై చేయివేశాడు.

ఇంతలో సుందరమ్మ అతని వెనుకనుంచే పరుగెత్తుకొనివచ్చి, అతని రెండుచేలూపట్టుకొని,

'చలం! ఆగు తొందరపడకు—నాబ్రతుకునుఅల్లరిపెడతావా!'

అంటూ అతన్ని తిరిగి గదిలోకి తీసుకొచ్చింది. అప్పుడామె కంఠం శోకంతో పూడుకొనిపోయి వుండడంవల్ల నోటంట మాటరా లేదు. అశ్రుపూరితాలయిన ఆమెకళ్ళలోనుంచి, ప్రవహిస్తూవున్న, వేడినీటిధారల నతడు స్పష్టంగా చూశాడా—

'పిన్నీ! పిన్నీ! యిదంతా యేమిటి?'

అని ఆమె రెండుచేతులూ పట్టుకొని అడిగాడు చలం.

ఆమె సంతతధారా పాతంగా కన్నీళ్ళు కార్చడంతం యింకేమీ సమాధానం చెప్పలేక పోయింది.

'నీకీపాపపుతలంపు యెంతకాలంనుంచివుంది పిన్నీ! నువ్విటువం గుణం గలదానవని కలలోకూడా అనుకోలేదు. నేనన్నం తినలేదం దగ్గరగా తీసుకొని, బుజ్జగించి అన్నంతినిపించావు. నాన్నగారునన కొడుతూవుంటే అడ్డునిలిచావు నాన్నగారన్న మాటలవల్ల, నన దగ్గరగా తీసుకొని లాలించేదానవు ఇదంతా మాతృప్రేమ అ కొన్నానుగాని, నీలో యిటువంటి దారుణవిషజ్వాలలు కమ్ముకొ నీకిటువంటి కామవాంఛను రేకెత్తిస్తున్నాయనుకోలేదు—'

అని అతడు తీవ్రంగాఅంటూ వున్న మాటలనామె వినలే పోయింది. పైటచెంగుతో కన్నీళ్లు తుడుచుకొని—

'నాకోరికను పదఘట్టనంచేత తొక్కి—నాశనం చేసిందేచాల యింకా సూలాలవంటి యీమాటలుకూడా యేమిటిచలం! నన

మాతలిదండ్రులు వృద్ధుడు, రోగిష్టి అయిన మీతండ్రికిచ్చి, నా ఆశ నిరాశచేశారు. నాయౌవ్వనాన్ని బూడిదపాలుచేశారు. అయినప్పటికీ, నిరర్థకాలయివున్న నాయౌవ్వన సౌందర్యాలు నీవల్లనయినా సార్థకములవుతాయేమోనని యింతకాలంనుంచే గంపెడాశతో వున్నాను. ఇంకెందుకూ? ఈరోజుతో ఆ ఆశకూడా తీరిపోయింది.'

'పిన్నీ యింతకంటే పాపమయిన తలంపు యింకేమయినా వుందా?'

'నన్ను నీముసిలిరోగిష్టితండ్రికి గట్టబెట్టి, నాజీవితాన్ని దుమ్ముపాలు చేసిన నాతలిదండ్రులది పాపం! నాఆశ నిరాశఅవుతుందని తెలిసివుండికూడా, నన్ను పెళ్ళిచేసుకొని, నాబ్రతుకు నీవిధంగా దుఃఖభాజనం చేసిన నీతండ్రిదిపాపం!'

అని ఆమె ఒళ్ళుతెలియకుండా ఉద్రేకతో అంటూవున్న మాటల నాలకించిన చలం తెల్లబోయి, మారుపలక లేక పోయినాడు. ఆమెకళ్ళంట తిరిగి సంతతధారాపాతంగా నీళ్లు కారడం మొదలు పెట్టాయి——

రెండుమూడు నిమిషాలవరకూ యెవరినోటంటాకూడా మాట రాలేదు. అంతటా నిశ్శబ్దం.

అధోముఖుడై వున్న చలాన్ని చూడగానే, అతడు తనకోరికను కరవేరుస్తాడేమోనని, ఆమెకు తిరిగి ఆశ లిగించి——

'చలం!'

'పిన్నీ!'

'నన్నా పేరుతో పిలవొద్దు.'

'ఏం?'

'ఆవందుకు తగను నన్నునాపేరుతోనే పిలు——'

అతడు తిరిగి మౌనముద్ర వహించాడు.

'నాహృదయవేదనను కొంచెం గమనించు.'

'......... . ...'

'నువ్వుగాకపోతే, యీనాయౌవ్వనాన్ని, యీనాసౌందర్యాన్ని అనుభవించే దెవరుచలం!'

'...... . ...'

'వరహాల్ని చూసినకళ్ళతో నన్నొక్కసారి చూడు—ఆమెతో మాటలాడినట్లుగా నాతోకూడా ఒక్కసారి మాటలాడు.'

'................ '

'కలవలకు నువ్వువస్తావనీ—నాకోరిక నెరవేరుస్తావనీ, గంపెడాశతో వున్నాను. నాఆశను నిరాశను చెయ్యకు. ఈవేళ ప్రత్యేకంగా నీకోసమే ముస్తాబయినాను. ఒక్కసారి నావయిపు చూసు—నాహృదయ తాపాన్ని చల్లార్చు—'

'ఛీ ఛీ! వినలేను— యికనువ్వాడే మాటలు నేను వినలేను. నువ్వాడే ఒక్కొక్కమాట, ఒక్కొక్క శూలమై నాహృదయంలో నాటుతూంది—నువ్వునాకు తల్లివి. నువ్వేయిటువంటి ఘోరపాపానికి పూనుకొంటే. యికప్రపంచ మేముంది? ధర్మమేముంది! ఛీ ఛీ! వెళ్ళిపో త్వరగా నాయెదుటినుంచి అవతలకు వెళ్ళిపో! నీపాపిష్టిముఖం నేను చూడలేను—నీకోరికనెరవేరడం సర్వాకల్ల—ఊఁ! త్వరగా నాకళ్ళ యెదుటనుంచి అవతలకు వెళ్ళిపో—'

అని అతడు కాలాగ్ని రుద్రుడై, క్రోధంగా పలుకుతూవుంటే, ఆమాటలు వీధిఅరుగుమీదవున్న భర్తకుకూడా వినిపిస్తాయేమోనని ఆమె భయపడింది. ఆభయంతోనే మెల్లిగా కూర్చున్న చోటులో నుంచి లేచింది.

'చలం! ఈవిషయమును మీనాన్నగారితో చెబుతావా?'

అని ఆమె అతనిరెండుచేతులూ పట్టుకొని, దగ్గుత్తికతో

'చెప్పనులే—వెళ్ళు.'

అని అతడు తిరిగిఅన్నాడు.

'నువ్వాడి తప్పిననాడు, నాకు ఆత్మహత్యకంటే వేరుగత్యంతరం లేదు.' అని ఆమె తిరిగింది.

'సరే. చెప్పనులేవెళ్లు—'

అని అతడు మాటయిచ్చిన అనంతరం ఆమె బరువెక్కి—నహృదయంతో తనగదిలోకివెళ్ళి పరుపుమీద కూలబడి, కొంతసేపు హృదయం వాలిపోయేటట్లుగా ఏడ్చింది.

అనంతరం తిరిగలేచి, నిలువుటద్దం దగ్గరకొచ్చి, తనప్రతిబింబాన్ని చూచుకొని—

'ఎందుకూ? ఈఅలంకరణాలు—యీసౌందర్యమూ, ఈయౌవ్వనమూ, యింకెందుకూ?

అని తలలోని పువ్వులు ఊడలాగి, కోపంతో గిరవాటు వేసి విరజిమ్మేసింది. జడను విప్పేసి, తలను విరబోసుకొంది. అంతవరకూ కట్టుకొన్న తెల్లటిచీరనువిప్పి, దూరంగా విసిరికొట్టి—ముసిపాత కట్టుకొంది. ముఖం మెరుగువంతటినీ గుడ్డతో తుడిచేసుకొంది. అనంతరం దాపగుడ్డయినా లేకుండా, అక్కడే కటికినేలమీదనే దొర్లడం మొదలు పెట్టింది.

తలను నేలకేసి బాదుకొంది—కొంతసేపు వెక్కి వెక్కి ఏడ్చింది కాని లాభమేముంది?—

'అబ్బ! చలం! చలం! ఎంతనిర్దయుడవై పోయావూ? నీహృదయం ఇటువంటి రాయి రాపాషాణాలతో నిర్మించబడివుందని తెలుసుకోలేక పోయినాను. నీరూపంలాగునే నీహృదయంకూడా అతిసుకుమారమైనదను కొన్నాను—

నీఫాలభాగం లాగునే, నీహృదయం అతివిశాలమై వుంటుందను కొన్నాను. అబ్బ! భరించలేను—చలం! నాహృదయంలో ఆరనిజ్యోతిని

రగుల్గొలిపావు—ఈఅగ్ని, నన్నగ్నిలోపెట్టి నప్పుడుగాని యిక చల్లారదు—చల్లారదు—

నాహృదయాన్ని కీటువంటి ఘాతకలిగించి, నాఆశయాన్ని యీవిధంగా నాశనంచేసి, నాప్రేమనీరీతిగా నీపాదాలకిందపడేసితొక్కినువ్వా వరహాలుతో ప్రేమసామ్రాజ్యాన్ని ఏలుతావుగాదూ? నరే—నేనదీ చూస్తాన—'

అని ఆమె తనలో తాననుకొంటూ వుండేనే, కళ్ళంట అగ్ని కణాలు రాలాయి! యికపైకంటే ఆఅగ్నికణాలు ప్రళయరూపం గామారి సర్వప్రపంచాన్నో చెబుదామా అన్నట్టు? ——

౫

ఆగతరాత్రంతా నిద్దరలేదేమో, అందువల్ల ఉదయమే లేవలేకపోయినాడు చలం.

సుందరమ్మ ఈఅవకాశాన్ని పురస్కరించుకొని, భర్త దగ్గర చేరింది.

'ఈవిషయం మీకింకా తెలియలేదు గాబోలు!'

'ఏవిషయం?'

'ఘనుడయిన మీవాడుకు విషయం!'

'ఏమిటది?'

'ఏముంది? అతడు నరయ్య కూతుర్ని ప్రేమించాడు.'

'వరహాల్ని ప్రేమించాడా?'

'ఆహా!'

'మనమనుకున్నంతపనీ అయిందన్నమాట?'

'నిన్సందేహంగా'

'అందుకనే, వాళ్ళయింటికి వెళ్ళొద్దని మనమెన్నిసార్లు చెప్పినా మానకుండా వున్నాడు.'

'ఛీఛీ'

'వాడికిటువంటి చెడిపోయే బుద్ధులు పుడుతున్నా యెందుకంట!'

'మీఅలోకువనుబట్టే!'

'ఇంకాయేంచెయ్యనూ? ఎప్పటికప్పుడు ముఖం వాచేట్లు చివాట్లువేస్తూనేవున్నాను నిన్నటికి నిన్న నీకళ్ళయెదుటనే వీపుబద్దలు కొట్టానూ! అనవసరంగా కొట్టానేమోనని, తరువాత దుఃఖపడ్డాను తల్లివుంటే, నేనటువంటిపని చెయ్యగలనా అని విచారించాను'

'మీజాలిగుండే, అబ్బాయిని చెడగొడుతూవుంది. లేపోతే సూద్రపిల్లను ప్రేమించి, వాళ్ళయింటికి రాకపోకలు సాగించడాని కతని కాధైర్య మెక్కడనుంచి వస్తుంది? ఈవేళ ప్రేమించాడు. రేపా ముండను పెళ్ళిచేసుకొంటానంటాడు— మనమేం చెయ్యగలమని అతని వూహా!'

'నీవు చీరెయ్యనూ?'

'ఏమోవాం జేస్తారో. నాకు తెలిసిన విషయమును నేనుచెప్పాను. ఆనక మీకుటుంబ గౌరవం నాశనం గాకుండా మాత్రం చూసుకొండి—.'

'ఇంకా అజాగ్రత్తగా వుంటానా? అయితే యీవిషయం నీకెలా తెలిసిందీ?'

'మెల్లిగా లాలించి అడుగుతే అతనే చెప్పాడు

'సిగ్గులేని బ్రతుకు—వాడేచెప్పాడూ!'

'మీనాన్నగారిచేత అనవసరంగా చీవాట్లూ, దెబ్బలూ తింటుంటావు? ఆవరయ్య యింటికి వెళ్ళడం మానేయ్యకూడదా

నాయనా! నీమనసులో వున్న దానిని నాతో చెప్పు. భయంలేదు——అని నే ననేక విధాల బుజ్జగించి అడిగినమీదట——

'ఆవరహాలమ్మ చాలాబాగుంటుంది. నేనామెను ప్రేమించాను గాబట్టి రోజుకొక్క సారయినా ఆమెను చూడకుండా వుండలేను.'

అని స్పష్టంగా చెప్పేశాడు. ఇహామీరా అబ్బాయిని ఏం జేస్తారో చెయ్యండి'

'వీడు నాకసలు కొడుకటాడు సిసలయిన బ్రాహ్మణ వంశంలో పుట్టి శూద్రముండను చేబుడదామా అనుకొంటాని [redacted]

గుమ్మం తొక్కాడంటే, కాలువిరగ్గొడతానని, ఖండితంగా చెబుతాను——నిజంగా అంతపనీ చేస్తానుకూడాను. ఇటువంటి కొడుకులు వున్నాలొకటే, లేకపోయినా ఒకటే——'

'ఈవిషయమును నేనే మీతో చెప్పాననిమాత్రం తెలియనీయకండి. అఘోరిస్తాడు——'

'అబ్బే! యెందుకూ? మనజాగ్రత్తలో మనముంటామంతే'

'అదీ——అలాచెయ్యండి.'

'ఇటువంటి పనికి ఆనరయ్యగాడు మాత్రం యెందుకొప్పుకొన్నాడంట!'

'ఆతనికేం పోయిందీ? పెద్దయింటిబిడ్డ తనకూతుర్ని ప్రేమించాడంటే, అతనికే నయంగా!'

'అంతేనా! కులకట్టుబొట్లను పాటించకపోతే, ఆనక కళ్లు పోతాయన్న జ్ఞాన ముండనక్కరలేదు?'

'ఆ! స్వార్థం అంతవరకూ ఆలోచించనిస్తుందా యేమిటి?'

'విధవ పాడు ప్రపంచం అంతేలే.'

అని ఆయిద్దరూ మాటలాడుకొంటూవుండే సమయంలో, ఈలం గదిలో అతను లేచినట్లుగా అలికిడయింది. అందువల్ల

సుందరమ్మ మెల్లిగా భర్త దగ్గరనుంచి లేచి వెళ్ళిపోయింది గత రాత్రి జరిగిన పనికామె అతని ముఖమును చూడలేక పోయింది.

చలం కాలకృత్యాలు తీర్చుకొని, ఏదో పుస్తకమును చేత్తో పట్టుకొని, సావిట్లో కూర్చున్నాడు. సుందరమ్మ నౌఖరుచేత చలానికి కాఫీని పంపింది. అతడు దానిని తాగి, తిరిగి మామూలుగా పుస్తకమును చదుకోవడం ప్రారంభించాడు.

రామన్న పంతులుకూడా మెల్లిగా దగ్గుకుంటూ ఆసావిట్లోకే వచ్చి, అక్కడకుర్చీలో కూర్చొనిచదువుకొంటూవున్నకొడుకు ముఖంలోకి చూచాడు. వెంటనే అతనికి గతరాత్రి విషయమంతా జ్ఞాపకమొచ్చింది. అతనికి అంతకు ముందున్న కోపమంతా పోయి, కళ్ళంట నీళ్లు గిర్రున తిరగడం మొదలు పెట్టాయి.

'తల్లిపోయాక, ఎన్నడూ చెయ్యిచేసుకోలేదు. అదేమిటో కోపమాగకపోవడంవల్ల అటువంటి కానిపనిని చేశాను. బుర్రతనంలో వాడు తెలీక చేసినపనిని తెలివితేటలవల్ల దిద్దడం చేతయింది గాదు.

వాడివొంటిమీద అటువంటి దెబ్బలుపడ్డందుకు, తల్లివుంటే, ఎటువంటి రాద్ధాంతం జరిగేదో! సరే అయిపోయిందేదో అయిపోయింది ఈ నా పశ్చాత్తాపాన్ని వీడికి తెలియనియ్యకూడదు—'

అని తనలో అనుకొన్న రామన్న పంతులు అనంతరం కొడుకుతో యిలా అన్నాడు—

'చలం!'

'నాన్నా!'

[illegible] విషయమును ఖచ్చితంగా చెప్పదలచుకొన్నాను

చలం భయంతో తండ్రిముఖంలోకి చూడడం మొదలు పెట్టాడు.

'నువ్వునాకు కొడుకువన్న పేరును నిలబెట్టుకోవాలం టే—నా మాటవిను. ఇంకెప్పుడూ సువ్వాసరయ్య గుమ్మం తొక్కడానికి వల్ల గాదు. నువ్వు తిరిగి అటువంటి పని చేసినట్లు నాకు తెలిసిందీ అంటే, యిహా నువ్వునాకు కొడుకువు గాదు—నేను నీకు తండ్రినీగాదు. మన యిద్దరకూ ఆ దెబ్బతో ఋణం తీరిపోతుంది— తెలిసిందా?'

'ఊ!'

-'ఏమిటి యింకెప్పుడూ- ~~సువ్వాసరయ్యగుమ్మంతొక్కకుండా వుంటావా?~~

చలానికి నోరుతడబడింది.అతని కేమి చెప్పడానికీతోచిందిగాదు.

'ఏం! మాట్లాడవేం?'

'అలాగే లెండి '

'ఆమాటమీదనే నిలబడివుండు.

ఆసరయ్యగాడింటి కేగాదు సువ్వానలు గుమ్మందిగి ఎక్కడికీ కూడా వెళ్ళవలసిన అవసరంలేదు— అవసరమయిన యింటిపనులన్నీ నౌఖర్లుచేస్తారు. నువ్వుయిరవై నాలుగ్గంటలూ యిల్లుకనిపెట్టుకొని వుండాలసిందేగాని, ఒక్కనిమిషమయినా యిల్లువిడిచివుండడానికివల్ల గాదు. వింటున్నావా?'

'వింటున్నాను.'

'ఇన్నాడన్నింటికీ తిలవ్రాపి, ఆనక యథాప్రకారంగా సంచరిం చావా అంటే నిన్ను పొడిచి, నేను పొడుచుకుని చస్తాను తెలిసిందా?'

'అలాగేలెండి నాన్నగారూ!'

అని అతడు విధిలేకచెప్పాడు

'సుఖంగాతిను—చదువుకో—కావాలంటే యింట్లోనే ఆడుకో— నీకేంలోటు?

అనిచెప్పి, కొడుకు తన మాటసంగీకరించాడన్న సంతోషంతో రామన్న పంతులు ఈ విషయమును భార్యతో చెప్పడానికని, ఆమె వున్న గదిలోకి వెళ్ళాడు.

చలానికప్పుడు మనసు మనసులో లేదు. చూపు పుస్తకం వయిపుం దన్నమాటేగాని,తలంపులన్నీ వరహాలమ్మమీద నే వున్నాయి

'వీరికీవిషయంలో యింతపట్టుదల యెందుకో! నాలుగురోజులు కనుపించకపోతేనే, ఆమె ప్రాణంయెంతగానో కొట్టుకుపోయిందీ! యిప్పుడిక్కడవున్నంతకాలమూ ఆమె కంటికగ్గుపించకుండా పోతే వరహాలమ్మ ప్రాణం యెంతగా కొట్టుకుపోతుందో గదా!'

'మళ్లీ రాజమంద్రం చదువుకెలాగా వెళ్ళిపోతారు. ఇక్కడ వున్న నాలుగురోజులయినా, రోజూ ఒక్కసారి మీముఖాన్ని కనపరుస్తూ వుండండి—'

అని ఆ అమాయకురాలు కోరితే సరేనన్నాను. ఇప్పుడందుకు వ్యతిరేకంగానడుస్తే, ఆమె నన్నువట్టి దగాకోరుగా యెంచుతుంది.

నాన్నగారు లోకువగాబట్టి—నన్ను కట్టడిచేశారు. పిన్ని మనస్సు నేమయినా కట్టడిచెయ్యగలిగారా? గతరాత్రి ఆమె తలపెట్టినదురంతం వీరికేమీ తెలియదుగదా? తెలుస్తే ఏమిచేస్తారు? ఆమెను అత్తింటిలోనే విడిచిపెడతారు?

ఒద్దు—అటువంటిపాపం నాకెందుకు 'చెప్ప' నని పిన్నికి మాట కూడా యిచ్చాను.

రోజూ అయితే, యీపాటికి ఏవందసార్లో నాదగ్గరకొచ్చి, ఆ బురూ, యీకబురూ చెబుతుండేది. నాకు కాఫీతానే స్వయంగా పట్టుకొని వచ్చేది. ఈవేళనన్ను చూడటానికే ఆమె ముఖంచెల్లదం [illegible]దుగాలోలుపావం! నిజానికి యీ యింట్లో యిటువంటి మహాగ్నిజ్వాల [illegible] వుంటవని నే నెప్పుడూకూడా అనుకోలేదు. ఇంతవరకూ ఆమె

నాయందు గనపరచే ప్రేమను మాతృవాత్సల్యమే అనుకొన్నాను గాని, అందులో యిటువంటి కామవాంఛ యిమిడివుందని కలలోకూడా అనుకోలేదు.

ఆమె కిటువంటిపాడు బుద్ధిపుట్టకనే వుండాలిగాని, పుట్టినతరువాత యీవేళగాకపోతే మరొకనాడైనా-ఆమె తనశీలాన్ని భంగపరచుకొని తీరుతుంది. మాటలతీరునుబట్టి, ఆమె తనయౌవ్వనసౌందర్యాలను అనుభవించడానికే కంకణంకట్టుకొన్నట్లు కనపడుతుంది.

అమాయకులయిన నాన్నగారికేమీ తెలియదుగదా! ఈవిషయమిటువంటిదని వారితో చెబుదామా అ— చెప్పనని ఆమెకు మాటయిచ్చాను. అంతేగాకుండా, యిందునుగురించి యింట్లో పెద్ద పెద్దగొడవలు బయలుదేరతాయి.

అన్నిటినీబట్టి చూస్తే వదినమ్మ విషయము ఇక్కడవున్నంత కాలమూ ఆమె ముఖమయినా చూడడానికి నాకు యోగ్యతలేదు. నేనుండగానే యింకా కట్టడం పూర్తి అవుతుందనీ, నేను నాచేతుల్తో ఆయింటికి ప్లాను గీశాననీ—అందువల్లనే అది అంతజయప్రదంగా సాగుతూ వుందనీ, ఆఅమాయకురాలు చెప్పుకొని మురిసింది. యిక ఆమెకంటికయినా కనుపించకుండా, నేనామెకిటువంటి ద్రోహమును చేయబోతున్నానని ఆమెకేం తెలుసు!

పోనీ ఆమె మాయింటికొస్తుందేమో నంటే, అటువంటిదసలే జరగదు. ఇదివరకప్పుడప్పుడు మాయింటికి వస్తుండడము— దానిని సహించలేక, నాన్నగారూ, పిన్నీ యేకమై,

'ఈసారి మాగుమ్మం తొక్కావంటే, కాళ్ళు విరగ్గొట్టిస్తాము' అని ఆమెను అనరాని మాటలనడము అప్పటినుంచీ ఆమె మాయింటికి రావడమును విరమించుకోవడము—అయిపోయింది. అందువల్ల, తిరిగి ఆమె తనంతట తాను మాగుమ్మం తొక్కుతుందన్నమాట సర్వకల్ల.

ఇంతకూ ఆనిరుపేదలంటే నాన్నగారికింత కక్షయెందుకో! వారుచేసిన నేరమేమిటి? ఈపట్టుదల, యీకక్ష, వారికి స్వయంగా కలిగినదేనా, లేక పిన్ని నేమయినా చెప్పిపెడుతూవుందా! ఏమో నిజానిజాలు భగవంతుడికే తెలియాలి—'

అని అతడు మతిలేనివాడిలాగున తనలోతాను తలపోసుకొంటూవుండగా, యింతలో సుందరమ్మ స్నానంచేసి, చిన్నబట్ట కట్టుకొని, అతని ముందునుంచే వెడుతుండటము నతడు చూచాడు. చలం అక్కడవున్న విషయం ఆమెకు తెలుసు. అయితే తనగదిలోకి వెళ్ళాలి— ఆ మార్గంతప్ప వేరుమార్గమేదీ లేదు— అందువల్ల ఆమె అతనిముందునుంచి విధిగా వెళ్ళవలసి వచ్చింది.

అప్రయత్నంగా అతడామె ముఖంలోకి చూశాడు అప్పుడామె ముఖాన నెత్తురుచుక్కలేదు నిత్యము సౌందర్యదేవతలాగున కనుపించి ఆమె ఆనాడు ఎందుకో అతనికి వికృతంగా కనుపించింది

ఆవికృతాకారం యింకా యెటువంటి భయంకర కార్యరూపం దాలుస్తుందో అని, చలానికి గుండెలు దడదడ కొట్టుకొన్నాయి.

అతడు మనశ్శాంతి కొరకు క్షణమాత్రకాలం కళ్ళుమూసుకొని ఆకుర్చీలో అలాగే కూర్చుండి పోయాడు!

———

౬

వరహాలుయింటికి మామిడి తోరణాలు కడుతూవుంది—ఆశుభ సమయంలో ఆమెకొకకంట నీళ్ళు కారుతున్నాయి. ఆదేసమయంలో రామన్నపంతులుగారి యింటినౌకరు అప్పుడు ఆమార్గాన వెడుతూ గుమ్మంలో యిట్టే ఆగాడు.

కదులుతూవున్న మామిడితోరణాలను ఆగుమ్మాన అలాగే వాడి తీసి, కళ్ళంట కారుతున్న నీళ్ళు చప్పట్ల తుడుచుకొని—ఆమె అరుగు చివరకొచ్చి—

‘ఏమిరా అప్పడూ! మీచిన్నయ్య గారేరి కూడా జాడేదు—ఊళ్ళోలేరా! ఒంట్లోసుస్తీగావుందా! అసలు ఒకసారికి రావడంలే దెందుచేత?’

అని ఆదుర్దాగా అడిగింది.

‘ఊళ్ళోనే వున్నారు—ఒంట్లో సుస్తీగానూ లేదు—’

‘అయితే యిదేంచిత్రం ఎప్పుడూ కంటికయినా అవుపించడం లేదేం?’

‘అన్నాసే నువ్వావుపిస్తే చెప్పమన్నారా అయ్య.’

‘ఏమని చెప్పమన్నారు’

‘వారికి మనస్సు బాగుండడం లేదట! అందుకని బయటికికూడా రావడంలేదట. ఈవేళ మీయింట గృహప్రవేశమని కూడా ఆయనకు తెలుసునంట! చాలా సంతోషించారనీ, ఆ కార్యం జయంగా జరుగుతుందనీ చెప్పమన్నారు. వారురానందుకేమీ విచారించొద్దన్నారు.’

అనిచెప్పేసి, అప్పన్న తనదారంతాను వెళ్ళిపోయినాడు.

అనంతరం చాలా సేపటివరకూ వరహాలా అరుగుమీద కొయ్యబొమ్మలాగ అలాగే నిలుచుండి పోయింది.

‘మూడు మాసాలయింది ముఖమయినా కనుపించకుండా చెయ్యడానికి నాపాపమేమిటీ! ఇప్పుడీ కబురయినా ఈఅప్పన్నవల్ల తెలిసిందిగాని, లేకపోతే అదికూడా లేదుగదా!

ఇంతకాలానికి ఎంతోకష్టపడి, యిల్లు కట్టడమును పూర్తి చేశాము. నామీద ఏఆగ్రహమూ వొచ్చి, ఈమూడు మాసాలూ కంటికగుపించక పోయినప్పటికీ, ఈగృహప్రవేశానికయినా తప్పకుండా రావలసిందని, మాఅయ్య వాళ్ళయింటికి స్వయంగా వెళ్ళి పిలిచాడు

అతను రాకపోతే నాకీ సంతోషమెందుకూ! అతనుగీచిన ప్లాను ప్రకారంగా యిల్లు కట్టడం పూర్తి అయినాక, ఎలావుందో అని ఒక్కసారివచ్చి చూడనయినా చూశాడుకాడు.

నామీద అతనికింత ఆగ్రహం కలగడానికి కారణమేమీ కనపడదు. అదిగో మూడు మాసాలక్రితం ఒక్కనాడు మధ్యాహ్నంవచ్చి నాదగ్గిర కూర్చుని అన్నం తినిపించాడు—ఆవేళ రాత్రి వరకూ మా యింటిదగ్గిరే వుండిపోయాడు.

దానినిబట్టి ఒకటయి వుంటుంది మాయింటికి వెళ్ళొద్దని రామన్న పంతులుగారు కొడుకునేమయినా కట్టడి చేశారేమో! అంతే అయివుంటుంది. లేకపోతే చలం యింత కాలం నన్ను చూడకుండా, నాతో మాటలాడకుండా వుండడు—'

అన్న తలంపులు రాగానే, ఆమె కళ్లు తిరిగి నీళ్ళుకమ్మాయి. ఆమె వాటిని పయిట చెంగుతో వొత్తుకొంటూ ఆసనంమీద అలాగే కూలబడివుంది. ఇంతలో నరయ్య వాకిట్లోకొచ్చి—

'ఏంబుల్లీ! ఈగుమ్మానికింకా మామిడాకులే కట్టలేదూ!' అంటూ, ఆమె ముఖంవయిపు చూసి తెల్లబోయి—

'అదేమిటీ! అలా ఏడుస్తున్నా వెందుకూ!'

అని ఆమెకళ్ళమీది చేతులు తీస్తూ అడిగాడు.

'చలం యీవేళకూడా మన యింటికి రాడట!'

అని వరహాలు శోకరుద్ధమయిన కంఠంతో అంది.

'ఎందుకు రాడుట!'

'ఏమో.'

'ఎవరు చెప్పారు?'

'వాళ్ళ అప్పన్న యీదార్ని పోతూ చెప్పాడు.'

'[illegible]! అతనికి మనమీద దయతప్పిందిగాబోలు!'

'అదిగాదు నాన్నా! రామన్నపంతులుగారే అతన్ని యింత కాలమూ మనయింటికి రాకుండా చేశారు'

'అందుకయినా మనమేం చెయ్యగలం'

అదిగాకపోయినా, రామన్నపంతులుకు మనమీద యింతకక్ష యెందుకో అర్థంగావడం లేదు.

'అది ఆయనకు మొదటినుంచీవున్న దేగా! అతని బాకీని చెల్లగట్టకుండా యిల్లు కట్టుకొన్నామన్న కారణం అతనికి పాతకక్షను మరింత పెంచి వుంటుంది.'

'నువ్వుచెప్పినమాట నిజమే అయివుంటుంది సీమాత్రం వివేకం నాకు లేకపోయిందచూడుతల్లీ! అల్లుడు యింకాయేమని చెప్పాడూ!'

'చలానికి మనస్సు బాగాలేదనీ—అతను మనయిల్లు పూర్తి అయినందుకు చాలా సంతోషించాడనీ—తాను రానందుకు నన్ను విచారించ వద్దనీ, ఈయన గృహప్రవేశ కార్యం జయప్రదంగా జరుగుతుందనీ చెప్పమన్నాడుట—నాన్నా—

అంటూవుంటే ఆమెకింక దుఃఖమాగిందిగాదు—తండ్రి హృదయంమీద వాలిపోయి వెక్కి-వెక్కి యేడుస్తూ.

'అతను చూడనియీ ఆనందం యింకెందుకు నాన్నా! రాత్రింబగళ్లు కష్టపడి, కట్టుకొన్న యింట్లో చలం ముందుగా అడుగు పెడ్తాడని మురిసిపోయాను. అతను కంటికి కనిపించాడూ అంటే స్వార్థమంతా మరచిపోతాను. సమయానికి కలవలుకూడా వచ్చాయి [illegible] తిరిగి అతను యెక్కడ వెళ్ళిపోతాడో, అతనుస్నాను గీచిన [illegible] అతను వుండగానే గృహప్రవేశంకూడా జరగాలని, [illegible] రేయింబవళ్ళు చేతులూ విరగ దొక్కుకొని, పూర్తి చేశా [illegible] నాన్నా! నా శ్రమంతా అడుగంటి పోయింది.

ఈ యింటికి శంఖుస్థాపన చేసింది చలం! గృహప్రవేశానికి ముందుగా, అతని ఫోటో నుగోడకు తగిలించాను. అతని సరసను కూర్చుని పరమాన్నం తిందామనుకొన్నాను—

అని ఆమె యిక మాటలాడలేక, చేతులతో ముఖాన్ని కప్పుకొని లోపలకు వెళ్ళిపోయింది.

'పిచ్చిపిల్ల! అతని మీద మమకారాన్ని పెంచుకొంటూ వున్న కొద్దీ అతనీమెకు దూరమవుతున్నాడు. అతనుకంటికి కనిపించకుండా వున్న యీ మూడు మాసాలు కొట్టుకుపోయింది. ఏరోజు కారోజే 'చలం యీ వేళ వస్తా' డని ఆశపడేది. కొసకామె ఆశలుని రాశలయ్యాయి—ఏం చెయ్యను?'

అని సోయ్యా తనలో అనుకొని, ఆమె కట్టకుండా విడిచిన మామిడితోరణాలను తిరిగి గుమ్మాలకు కట్టి, లోపలకు వెళ్ళాడు.

అక్కడొక చాప మీద పడుకొని, వరహాలు గుండెబ్రద్దలయ్యేటట్లుగా దుఃఖిస్తూవుంటే, ఆ నడిప్రాణం పట్టుకోలేక పోయింది. అతడామెను ఒళ్ళోకి తీసుకొని, కళ్ళనీళ్ళు తుడుస్తూ—

"కష్టపడి కట్టుకొన్న యింట్లో తొలినాడెందుకు తల్లీ! యిలా దుఃఖపడతావు! బయట గుమ్మాలకు మామిడాకులు కట్టి, లోపలను వీధి నువ్విలా దుఃఖించడం మంచిదేనా! అతని పరిస్థితులెటువంటివో మనకు తెలియవు. ఏ మూలనైనా క్షేమంగా వున్నా అతను శుభసమయంలో నిన్ను తలుచుకోకుండా వుండడే నాడైనా!

ఊరుకో తల్లీ! నా మాట విను— ఇక ఊరుకో! ఇంటి పెద్దలు పలువురూ వచ్చే వేళయింది. నువ్విలాగ యిదే విధంగా దుఃఖిస్తూ కూర్చుంటే వచ్చిన వాళ్ళందరూ ఏమో అనుకొంటారు! లేచి దీపాలు పెట్టు. శుభ సమయం!

"ఎందుకు నాన్నా! నా శుభము—నా కుల పెద్ద—నా చలం లేకుండా శుభసమయమెలా అవుతుంది నాన్నా!"

'కాదు—అయినప్పటికీ, తీరా నలుగురినుపిలచి, వారొచ్చేటప్పటికి నువ్వొకచోట—నేనొకచోటా దుఃఖపడుతూకూర్చుంటే, ఏంమర్యాదగా వుంటుందితల్లీ! నామాటవిను. లే—'

అని తండ్రికూతుర్ని చెయ్యిపట్టుకు లేవదీశాడు.

'నాకు ఏపని చెయ్యడానికీ చేతులూ కాళ్ళూ ఆడడంలేదు నాన్నా! నా నరాలోని పట్టుతప్పిపోయినట్లుంది.'

'నువ్వేమీ చెయ్యొద్దుతల్లీ! అందరూవచ్చేటప్పటికి, నొసటకుంకుమబొట్టుపెట్టుకొని, నువ్వలానుంచో అన్నిపనులూ నేనేచక్కబెట్టి, ఈవేళకి కార్యం యెలాగో అయిందనిపిద్దాము.'

అని నరయ్య తరువాయి పనులన్నింటినీ పూర్తిచేసి, యింటి నిండా చాపలు పరిచాడు. మొదలు పురోహితబ్రాహ్మణుడు— ఆవెనుక, పిలువబడిన పెద్దలు—అందరూవచ్చారు. వచ్చినవారందరూ కూడా, మొదట ఆనూతన గృహమునంతటినీ కలయదిరిగి చూచారు.

'ఈ మెల్లవెరు కట్టారోగాని, చాలా బాగుంది నరయ్యా!' అన్నారు.

'రామన్న పంతులుగారబ్బాయి ప్లానుగీశారు— యిటుకలకు మన్నుతవ్వడందగ్గరనుంచి, పునాదులుతవ్వడము— గోడలుపెట్టడము— కలపకొయ్యడము— అన్నిపనులూకూడా నేనూ, మావరహాలూ [illegible]'

అని సగర్వంగా చెప్పాడు నరయ్య.

'స్థలంకొద్ది అయినా, యిల్లుబొంగరంలాగచాలా ఒబ్బిడిగా[illegible]దోయ్!'

అని ఆయిల్లుచూసిన వారందరరూ ఒకటే మెచ్చుకోవడం.

'[illegible] యీసమయంలో ఇక్కడవుంటే, యీమాటలువిని [illegible] ఆనందించేవాళ్లో!

'అని వరహాలు లోనలో అనుకోను, మంత ముఖపడింది. ఆ పాటి కార్యక్రమానికి ఉండుగా, యవ్వనావిట్లోగోడకు తగిలించి వుంచివున్న చలంఫోటోకు దండవేసి, హారతులిచ్చి [illegible] వరహాలు.

ఆమెచేష్టల లెక్కలేనివారేమయినా [illegible] —

'ఆయన గీచినయింట ప్లానుగీతలు ఈవిధంగా [illegible] దాల్చి ఫలసిద్ధినిపొందా యున్నప్పటి [illegible] అతనికి ఫోటోకు ఆటలో మొక్కుకోటయావుంది.'

అని నరయ్య చెప్పాడు. అందరూ [illegible] కొన్నారుగాని, అందామెకు హృదయమాది చేస్తుడను [illegible] దురు!

అనంతరం శాస్త్రిపుణ్యాని వుణ్యా [illegible], తరువాత వచ్చినవారికి తాంబూలాది సత్కారములు జరిగా [illegible] నరయ్య నిరుపేదగాబట్టి, అన్నసమారాధనకు బదులుగా [illegible] మును మాత్రమే విందుచేసి అందరికీ [illegible]. అన్నిటికంటే ఆదరముగొప్పదిగాబట్టి అందరూ [illegible] తృప్తిగా వెళ్ళిపోయినారు.

ఈకార్యక్రమమంతా జరుగుతూవున్నంత సేపు వరహాలవస్త్ర హృదయాకారంపాలుపెట్టి కోసినట్లుగా అయిపోయింది. [illegible] శోధరించి, అందరూవెళ్ళిపోయిన అనంతరం, వీధి అరుగుమీదనిలుచి అప్పటి సంధ్యారాగంవయిపు శూన్యంగా, చూస్తూంది.

ఇంతలో ఆగుమ్మంముందునుంచి, ఒక ఒంటెద్దులబండి, పరు గెత్తిపోవడము. అందులో చలం తినసామానులతో వెళ్ళిపోతుండ [illegible] కనబడింది.

[illegible] వరహాలుకు కాళ్ళు అరుగుమీద యిక నిలవలేదు. [illegible] అడుగులలో ఆబండి వెనకాల పరుగెత్తుతూవుంది.... [illegible] చేయించాడు. ఆమెను చూడగానే

యింతకాలంనుంచీ అతనిలోవున్న దుఃఖం ఒక్కసారి పొంగి ఉబికింది. అతని నేత్రాలు అశ్రుపూరితాలయినాయి. ఇంతలో ఆమె దగ్గిరకు వచ్చి అతన్ని కలుసుకొంది. అతను ఆమె ముఖాన్ని చూడలేక పోయినాడు.

'చలం! చలం! ఇలాగేనా చెయ్యడం? మూడుసంవత్సరాలున్నంచి కనుపించక పోయినా, మాగృహప్రవేశంనాడయినా, ఒక్కసారి రాకూడదూ? నువ్వింత నిర్దయను వహించడానికి నేనేం చేశాను?'

అని వెక్కి వెక్కి యేడుస్తూ అంటూవుంటే—అతని కంఠం కూడా శోకంతో పూడుకొని పోయింది.

'వరహాలూ! [illegible] చెయ్యను—నాదినాలు బాగుండక పోవడంవల్ల, ఇలాగా కట్టడి జీవితమైపోయిందంతే—కలవలేక పోయినాను. [illegible] రాజమండ్రీ వెళ్ళిపోతున్నాను. నువ్వు [illegible]

ఒద్దు— [illegible] —నేను విన్నాను—

అని ఆమె బండిలోవున్న అతని రెండుచేతులూ పట్టుకొని అంది.

'నువ్వు నాకోసం ఎంతగా పరితపిస్తే మాత్రం యేంలాభం వరహాలూ! నా అదృష్టమింతే! నీవు బ్రతుకు నన్ను మరచి పోతేనేగాని, నీకునన్నుకు శాంతికలుగదు—'

'ఇక్కడికి మళ్ళీ యెప్పుడొస్తావు?'

'బ్రతికిబాగుంటే, తిరిగి వేసంగి శెలవలకు—ఇక నన్ను వెళ్ళనియ్యి—వ్యవధిలేదు—'

అని ఆమెతో చెప్పి, బండిని పోనీయవలసిందని, అతను బండివాడిని హెచ్చరించాడు. బండి, తిరిగి వడిగా పోతూవుంది.

వరహాలు అక్కడే నిలుచుండి పోయింది. చిల్లులు పడ్డట్టుగా ఆమె కళ్ళవెంట నీళ్ళు సంతత ధారాపాతంగా కారడం మొదలు

పెట్టాయి. చలం అదృశ్యమును చూడలేక, ముఖము నింకోవయిపు తిప్పేసుకొన్నాడు.

మరుక్షణంలో బండి అంతర్ధానమయింది. వరహాలుకి ప్రపంచ మంతా అంధకారబంధురం!

౭

'చలందగ్గిరినుంచి ఉత్తరమేమీ రాలేదేం వెళ్ళాక?'

'ఏమో? ఏంచెప్పను?'

'రెండుమాసా లవలేదూ వెళ్ళి?'

'పయిగా అయింది.'

'ఈ చదువు లేమిటో వేషాలేమిటో నాకేమీ అర్థంగావడం లేదు.'

'డబ్బుఖర్చుకి? పాడైపోవడానికీని'

'నిజంగా అంతే, పెద్దచదువుల్లోకి వెళ్ళినకొద్దీ, అబ్బాయి బుద్ధులు మారుతున్నాయి. ఇదివరకులాకాదు. మీరన్నా, నేనన్నా ప్రాణమిస్తూవుండేవాడు. అక్కడ ఏదురలవాట్లకయినా లోబడ్డాడేమో, లేకపోతే ఎన్నడూయింతకాలం ఉత్తరం రాయకుండా వుండ లేదు.'

'నాకూ అలాగేతోస్తూంది. పోనియ్యి చెడిపోతాడు. ఏం చేస్తాం.'

'అలాగువని వూరుకొంటే ఎలాగండీ!'

'ఏంచెయ్యమంటావు!'

'అతగాడు పెద్దచదువులుచదివి, ఎక్కడో నౌఖరీలు వెలగబెడి [illegible]జరగదా యేమిటి! మనకున్నదానిని ఎవరుతినను

రప్పించెయ్యండి.

అల్లాగే.

'మీరెంత అమాయకులండీ! మనం డిక్రీపొందిన బాకీవుంటూ వుండగా, నరయ్య కొత్తగా యిల్లుకట్టుకొని, అందులో ఎలా కులుకుతున్నాడో చూడ్డంలేదూ?'

'అవును—కులుకుతున్నాడు.'

'అవునేమిటీ! ఆడిక్రీని తక్షణం అమలు జరిపించామంటే, ఆయిల్లు మనవశ మయిపోతుంది—వాడు నిలవడానికి నీడలేకుండా, కూతురుతో యీగ్రామంనుంచి లేచి చక్కాబోతాడు. అప్పుడు ఆవరహాలమ్మ గోల మనకు లేకుండా పోతుంది. రేపు మనచలం వచ్చాక, నిర్విచారంగా వుండొచ్చు—మనకే భయమూ వుండదు—

మామంచి సలహా అని వెళ్ళిపోయాడు రామన్నపంతులు

సుందరమ్మ చక్కగా అలంకరించుకొని, బిందెపట్టుకొని చెరువుకు బయలు దేరింది.

మార్గంలో ఆమె కెందుకో ఆనాదపరిమితమయిన సంతోషమును కలిగించే ఆలోచనలు తట్టాయి

'నా ప్రేమ నిధానం నాకు తిరిగివొస్తుంది. అతడు నాకోరికను నిరాకరించినా, అనుక్షణమూ, ఆముద్దుముఖం కళ్ళకగని వీస్తావుంటే చాలదూ? నాపాపిష్టి కర్మగాకపోతే, ఆమోహనా కారుడికి నేను సవతితల్లినై పుట్టినా అంతకంటే బాగావుండేది. లేదా, నేనే ఆవరహాలమ్మ నయితే, యికలేనిదే ముంది!—

అని ఆమె తనలోతా నాలోచించుకొంటూ, చెరువుగట్టు చేరుకొని, అక్కడబిందె తోముకొంటూ వుండగా, యింతలో వెనుక నుండి—

'ఏమండోయ్! అత్తయ్యగారూ!' అని ఎవరో పిలిచారు. సుందరమ్మ యిట్టే వెనుదిరిగి చూసేటప్పటి కక్కడ వరహాలమ్మ ఒక కుండను పట్టుకొని ప్రత్యక్ష మయింది. ఆమెను చూసీ చూడడంతోనే సుందరమ్మకు అరికాలుమంట తలకెక్కింది.

'ఎక్కడనుంచి తీసుకొచ్చి పెట్టావూ యీపాడు వరస! నేను నీకు అత్తగార్నెలా అయినాను. నీదేంకులం! నాదేంకులం?'

'అయ్యో! పొరపాటలావచ్చేసింది అన్నాను. కోప్పడకండి సుంద రమ్మగారూ!'

'నోటికొచ్చినట్లుగా అనెయ్యడమేనా రోమిటి! మంచీ చెడ్డ ఆలోచించ నక్కరలేదూ!'

'పొరబాటమ్మా! క్షమించండి—'

అని వరహాలమ్మ అనగా, సుందరమ్మ తిరిగి ఆమెముఖం చూడకుండా తనపని తను చేసుకొంటూవుంది.

ఆమె తన్నంత విదిలించి పారేసినా, చలం విషయమై ఆమె నడక్కుండా వుండలేక పోయింది వరహాలమ్మ.

అయిదు నిముషాలు గడిచిన అనంతరం ఆమె భయపడుతూ, భయపడుతూ, భయపడుతూ సుందరమ్మ నడిగింది—

'అయితేఅమ్మా! ఈమధ్య మీఅబ్బాయిగారి దగ్గరనుంచి ఏమయినా వుత్తరం వచ్చిందా!'

ఆప్రశ్నతో సుందరమ్మ తోకతొక్కిన పాములాగున లేచింది.

'ఏం! ఎందుకూ! మాఅబ్బాయివూసు నీకెందుకూ! ఈప్రశ్న ను నిన్నడగ మన్నారంట! అందమయిన కుర్రాళ్ళను పాడుచెయ్యటాని [illegible] కక్కడ, యిటువంటి రంకుముండలు తయారవుతూ [illegible]—'

అని, వగుస్తుంటూ, యిహాపక్కడ నిలుచోకుండా [illegible] [illegible] నడచి పోయింది.

'అమ్మో! ఇంతమాత్రానికే, యీవిడకింత ఆగ్రహం యెందుకు కలగాలి చెప్మా? నేనా పుణ్యాత్మురాలి నామమును స్మరించడానికికూడా అర్హత లేనిదాన్ని గాబోలు! అందుకే ఆవిడ అలాతిట్టింది.

నేనిలా అడిగినందుకామె కేంత కష్టంగాలేకపోతే, యిటువంటి మాటలంటుంది నేను తమకొడుకునుగురించి అడిగినందు కామెమనస్సు కెంతనొప్పి కలిగిందో గదా! ఈ విషయమింతకు ముందే తెలుస్తే అడుగుతానా? ఇంతకూ యిది, యీ వేళ నేను లేచినవేళా విశేషం! లేకపోతే, ఆమెచేత అటువంటి మాట నెందుకు పడతాను——

'రంకుముండ' అంది నాదగ్గర ఆమె ఆటువంటి గుణాలను ఏమిచూసింది? ఇంతకూ వారిది పెద్దకులం——వారేమన్నా చెల్లుతుంది——'

అని కొంతసేపు విచారించిన అనంతరం వరహాలు నీళ్ళకుండ ఎత్తుకొని, గృహాభిముఖంగా నడిచిపోతూవుంటే, మార్గంలో ఆమెకు అప్పన్న యెదురయినాడు. అతన్ని చలం విషయం ఏమయినాకొంచెం తెలుసునేమో అడుగుదామని, ఆమెకు నోటిచివరదాకా వచ్చింది. కాని, ఆవిషయం నీకెందుకని అతనుకూడా సుందరమ్మలాగునే చీవాట్లు వేస్తాడేమోనన్న భయంతో, వంచిన తలనెత్తకుండా తన దారిని తాను పోతూవుంది.

'ఏంటుల్లీ! కులాగావున్నారా?'

అని అప్పన్నే ముందుగా ఆమెను పలుకరించాడు. అతడు మాటలాడించి నప్పుడు మాటలాడకపోతే బాగుండదని——

'ఆ! కులాసాగానే వున్నా మన్నయ్యా!' అని వినయంగా సమాధానం చెప్పింది.

'అయితే యీకబురు నువ్వు విన్నావా?'

'ఏం కబురన్నయ్యా?'

'చలమయ్యగారు తిరిగి వొచ్చేస్తారంట!'

'చలమయ్యగారు! తిరిగి వచ్చేస్తారు?'

'అవునుబుల్లీ! రాజమండ్రంలో చదువు మానేసి, యిక్కడి కొచ్చేస్తారంట! యింక అక్కడికి వెళ్ళనే వెళ్లరట—'

ఈఅప్పన్న యెటువంటి చల్లని కబురు చెబుతున్నాడు!', అని ఆమె తనలో తానే మురిసి పోయి—

'అయితే, అప్పన్నా! నీకీకబురు ఎవరుచెప్పారు?' అని తన తననంతోషాన్ని తనలోనే యిముడ్చుకొని, అడిగింది. వరహాలమ్మ.

'మా రామన్నపంతులు గారే చెప్పారు. ఈవేళ వుత్తరం కూడా రాశారు. ఆవుత్తరాన్ని నేనిప్పుడేపోష్టులో వేసివొస్తున్నాను.'

'నిజమేనా!'

'నిజంబుల్లీ!'

'నువ్వబద్ధమాడవు—నాకు తెలుసు—అయితే రామన్నగారు యెందుకు చలమయ్యగార్ని చదువు మాన్పించేసి, యిక్కడికి రప్పిస్తున్నారూ!'

'వారా అబ్బాయిగార్ని విడిచి వుండలేక బెంగెట్టుకుపోయారు బుల్లీ! అందుకని చదువూవొద్దు—గిదువూవొద్దు—తచ్చరం వొచ్చెయ్యమని వుత్తరం రాశారు.'

'అయితే అప్పన్నా, మీ చలమయ్యబాబుగారిక్కడికి యెన్ని రోజుల్లో వొస్తారో నీకేమయినా తెలుసా!'

'నాయనగారంటే, ఆ అయ్యహడిలిపోతూంటాడు. అందుకని వుత్తరమందగానే వొచ్చేస్తాడుబుల్లీ!—అదికీ నీకూ నేస్తంగాబట్టి, అ కబురు నీకు చెబుతున్నానుబుల్లీ!'

'అప్పన్నా! నీమేలు మరిచిపోను. ఈకబురుచెప్పి నాకు సుర్యోప కారమును చేసినవాడవయ్యావు.'

'ఆఁ! దానికేంలే! బరువుకుండగాబోలు—ఎళ్ళు—'

అనిచెప్పి, అప్పన్న ముందుకుసాగి పోయూడు.

ఆ క్షణంలో వరహాలమ్మకు ఎక్కడలేని సంతోషమూకలిగింది. ఆమె ముఖాన తిరిగి ఆనందరేఖలంకురించాయి. ఆ మాటనువిని ఆమె తనస్నేహితుణ్ణి! అప్పుడప్పుడే కళ్ళారా చూసినట్లుగా మురిసిపోయింది.

ఈ శుభవార్తను తండ్రితోచెప్పి, అతినికూడా తన ఆనందంలో భాగమును పంచడానికని, ఆమె వడివడిగాపోయి యిల్లుచేరు కొంది.

'ఏం తల్లీ! ఇంతఖులాసాగావొస్తున్నావెందుకూ?'

అని ఆ ప్రాతఃకాలపులేతనీరెండలలోని కుమార్తెశోభను చూసి, నరయ్య ఆ నందాశ్చర్యాలతోఅడిగాడు.

'నాన్నా? చలం? నా దేవుడు—తిరిగి రాజమండ్రినుంచి యిక్కడ కొచ్చేస్తున్నాడు. చదువు మానేస్తాడుట కూడాను. తిరిగి అక్కడకింక వెళ్ళనే వెళ్ళడు—' అని శ్రేదిచెప్పింది



౬

కొద్దిరోజులు గడిచిన అనంతరం—

'ఏమండీ! అబ్బాయి యీవేళ వొస్తాడా యేమిటి?'

'ఆ! అతనురాసిన వుత్తరం ప్రకారంగా అయితే యీవేళరా వాలిమరి.'

'మీరా విధంగా వుత్తరం రాసినందుకు ఏమనుకున్నాడో ఏమో పాపా!'

'ఏమనుకోంటే మనకెందుకూ? మనం అజ్ఞాపించిన విధంగా చదువుకు రాజీనామాయిచ్చేసి, వస్తున్నానని రాశాడుగా'

'రాశాడు పాపం! స్వతహా అతడుబుద్ధిమంతుడేనండీ! అదుగో అవరహాలమ్మ సావాసంపట్టి చెడిపోతున్నాడు.'

'రేపో రెల్లుండో డిక్రీఅమలుజరుగుతుంది. ఇహ మనకు దాని పీడకూడా వొదిపోతుంది.

'వొదిలిపోవాలి? అప్పుడు నేనాంజనేయులుస్వామికి కొబ్బరి కాయలు కొడతాను. మీాకు తెలియదుగాని, ఆడవాళ్ళల్లో యెటు వంటి మాయలమారిముండలయినా వుంటారు.'

'వుంటారు.'

'చలం దాని అందాన్నిచూసి మోసపోయివుంటాడు. ఆ! అన్నట్లు మీాతో చెప్పడం మరచిపోయాను. అవరహాల్ని నేనింతవరకూ ఎన్నడూ సరిగాచూడలేదు. మొన్న చెరువుగట్టుదగ్గిర కనుపించింది. చూచేనండీ! నిజానికి చాలా అందమయిన ముండనుమండీ అది—పద రేళ్ళకంటే యెక్కువుండవు. పచ్చనిశరీరచ్ఛాయ— కనుముక్కుతీరు చెప్పుకోదగ్గది. దానిఅందం మోకాళ్ళవరకూ వేలాడే అణ్ణడ యెంతోబాగుందండీ! ఆడవాళ్ళకే మోహాన్నికలిగిస్తుందది—'

'అవునవును—నేను దాన్నింతకుముందు రెండుమూడుసార్లు చూశాను. అది అసలు అకులంలోపుట్ట వలసిన పిల్లగాదు.'

'మనలోకూడా అటువంటి సొగసయిన వాళ్లుండడం చాలా కష్టం అందుకనే మీాకొడుకు దానిపలలోపడ్డాడు. మనలో మాట చెప్పుకోవాలసొస్తే, దేవలోకంలోకూడా అటువంటి సొగసయిన పిల్ల లుంటారని నాకు నమ్మకంలేదు.'

'కావచ్చు.'

'ఠయిగా నాతో వరసకలిపిమాటలాడుతూవుంది—అదిచూడండి

'ఏమని'

'నేను దానికి అత్తగార్నిట విన్నారా?'

'అసి దానిదుంపతెగ! చాలాదూరం పోయిందే అవరవ?'

'మరేమిటనుకొన్నారూ! అంది.'

క్రమంగా సాయంకాలంకూడా అయిపోయింది. ఆనాటికిక చలం రాడేమోనని సుందరమ్మ నిస్పృహచెంది, నిరాశతో లోపలకు వెళ్ళిపోయిన మరుక్షణంలోనే, గుమ్మంలో ఆగిన జట్కాబండిలోనుంచి చలం దిగాడు.

చదువును విరమించుకొని, తన్ను నిలుచున్నపళంగా బయలుదేరి రావలసిందని, తండ్రిగారు రాసిన కారణం ఎటువంటిభయంకరమయినదై వుంటుందో, అని జంకుతూనే చలం లోపలకు వెళ్ళాడు, ఇంటియొక్క పరిస్థితి—అలంకరణాలూచూస్తే అతని కంతభయపడవలసిన అవసరమేమీ కనపించలేదు.

కచ్చేరీ సావిట్లో కూర్చున్న రామన్నపంతులుగారే ముందుగా చలాన్నిచూచి, ఆవిషయమును లోపలినున్నా భార్యకు తెలియపరిచాడు. ఆమె పట్టలేని సంతోషంతో యివతలకొచ్చి చలాన్నిచూసింది. కాని, ఆమె అతని ముఖంలోకి ధైర్యంగాచూడలేకపోయింది. ఒకానొకరాత్రి అతనియొక్క తృణీకారఘట్టం జ్ఞాపకంగారాగా ఆమెసిగ్గుపడితలను వంచుకొంది.

'వేడినీళ్ళుపెట్టాను. అబ్బాయిని ముందుగా స్నానంచెయ్యమనండి.'

అని మాత్రం భర్తతోచెప్పేసి, ఆమె లోపలకువెళ్ళిపోయింది.

'ఏమండినాన్నగారూ! చదువుకట్టిపెట్టి, నన్నింతఅర్జంటుగా రప్పించారెందుకూ?'

అని చలం తండ్రినడిగాడు.

'ఏమిటీ లేదబ్బాయీ! నేను చూస్తే పెద్దవాణ్ణయిపోయినాను. వుగ దిక్కులేదు—నేనూ మీ పిన్నికూ, నిన్ను విడిచిపెట్టి వుండలే కుండా వున్నాము. అందుకని చదువు మానిపించి, నిన్నిక్కడకు రప్పించాము.'

'అయితే నేను తిరిగి రాజమండ్రం వెళ్ళిన వసరం లేదన్న మాట!'

'ఇంకెందుకూ? చదువు మానుకున్నావుగా? యింకో విషయ మేమిటీ అంటే—భగవంతుడు మనకేదో సమృద్ధిగాయిచ్చాడు. అటు వంటప్పుడు నువ్వు ఆవూళ్ళోనూ, మీవూళ్ళోనూ వుంటూ కష్టపడి చదవడము—తరువాత ఎక్కడో నౌకరికి కుదురుకోవడము— ఏమంత ఖర్మమొచ్చింది! హాయిగా, కలిగిన దానిని అనుభవిస్తూ, మాకళ్ళ యెదుటనే నువ్వు వుండడం సమంజసమని మీ పిన్నీ నేనూ ఆలో చించి, యిటువంటి యేర్పాటుచేశాము. ఇందు ముఖ్యంగా మీపిన్ని నే యెక్కువపట్టు.'

అని తండ్రి చెబుతూవుంటే, చలం ఒక వేడినిట్టూర్పును విడిచి— తిరిగి ఏ అడ్డు మాటనుచెప్పి తండ్రిగారికి ఆగ్రహమొస్తుందన్న తలం పుతో అతడప్పటికి మౌనమును వహించేవూరుకొన్నాడు అంతలో—

'స్నానానికిపెట్టిన వేడినీళ్లు చల్లారిపోతూన్నాయి—'

అని సుందరమ్మ కేకవెయ్యడంతోనే—

'వుళ్ళబ్బాయీ! ముందుగా స్నానంచేసిరా!'

అని తండ్రికూడా కొడుకును హెచ్చరించడంతోనే, చలం దుస్తులు మార్చుకొని, స్నానాలగదిలోకి వెళ్లాడు.

ఒక గాగునిండా తోలబడిన వేడినీళ్లు, కూర్చోవడానికో పీటం, దానిప్రక్కగా సబ్బుబిళ్ళ— తుడుచుకోవడానికో ఛాకింటి తువ్వాలు—అన్నీ అమాధుగావుట్టి సుందరమ్మ, అదోముఖంతో అతే

రువలో నిలుచునివుంది. చలం ఆమె వయిపు చూడకుండా స్నానం చెయ్యడానికి ఉపక్రమించాడు.

'వీపుతోమేదా?'

అంటూ సుందరమ్మ దగ్గిరిగా వచ్చింది.

'ఒద్దులేపిన్నీ! నేనే తోముకుంటా' నన్నాడు. కాని సుందరమ్మ ఆమాటను వినిపించుకోకుండా, అతని చేతిలోని సబ్బుబిళ్ళను లాక్కొని అతని వీపు తోమడం ప్రారంభించిది.

'ఒద్దుపిన్నీ—నేను తోముకుంటానని చెప్పడం లేదూ?'

అని అతడు తిరిగి అన్నాడు.

'ఏం' నేను తోముతే తప్పా?'

'అనవసర మంటున్నాను.'

'చలం! నీవియోగాన్ని భరించలేక పోయాను. నువ్వు నన్నింతగా త్రుణీకరించినా, నీమీదుండే మక్కువనాకు తరగడం లేదు. అందుచేతనే పట్టుపట్టి, మీనాన్నగారిచేత నీకు ఉత్తరం రాయించాను.'

'పిన్నీ! చదువును మానిపించి, ఈపల్లెటూరిగ్రామంలో వుండమనడం నాకు ఉపకారమా?'

'ఉపకారమో—అపకారమో నాకు తెలియదు. నువ్వెప్పుడూ నాకళ్ళయెదుట—నాకు సంతోషాన్ని కలిగిస్తూ వుంటావని, యిలా చేశాను. ఆనాడు నువ్వునా ఆశను నిరాశచేసినప్పటికీ, నువ్వునా కోరిను ఒకప్పుడయినా తీర్చకపోవని గంపెడాశతో వున్నాను—'

'పిన్నీ! నువ్వింకా ఆపాపపు తలంపులు విడిచిపెట్టెయ్యలేదన్న మాట—?'

'నువ్వన్న మాత్రంచేత అది పాపమయిపోతుందా? నాయౌవ్వన సౌందర్యాలను విని యోగించుకోనేనిమిత్తం నేను ప్రయత్నం చెయ్యడంలో తప్పేముంది——? పాపమేముంది? వినియోగం లేనప్పుడు భగవంతుడు వాటిని నాకెందుకు ప్రసాదిస్తాడు? అందువల్ల నేను నాసౌందర్యాన్నీ, నా యవ్వనాన్నీ వినియోగించుకొని, తన్మూలంగా ఆనందము ననుభవించవలసిందనే భగవంతుని ఆశయమయి వుంటుంది. కనకచలం! నన్నింక దుఃఖపెట్టకు— నామాటవిను— నన్ను తరింప చెయ్యి.'

'చదువుకు స్వస్తిచెప్పించి, నన్నిక్కడకు రప్పించిం దిందుకేనా విన్నీ! ఈవిషయమునే నేను నాన్నగారితో చెబితే, నాపని యేమవుతుందో కొంచమయినా గ్రహించుకొన్నావా?'

'నువ్వటివంటి నిర్దయుడవు గావు— నాకు తెలుసు— చలం! మారుమాట చెప్పక——'

అని ఆమె అతని గడ్డంపట్టుకొని బ్రతిమాలుతుండగా——

'ఇంకా అబ్బాయి స్నానం కాలేదుటే——'

అని సావిట్లోనుంచి రామన్నపంతుల కేకవెయ్యడంతోనే, తోముతూవున్న గిన్నె నబ్బుబిళ్ళ నక్కడపడేసి, సుందరమ్మ లోపలకు వెళ్ళిపోయింది. చలం ఒకనిట్టూర్పును విడిచి, ఆమె వెళ్ళిపోయిన మార్గంవయిపు సూన్యంగా చూశాడు.

'అవంచాయకమయిన విద్యాభివృద్ధిని విడిచిపెట్టి, నేను [illegible] ఘోరనరకకూపంలో పడ్డాను. ఈమెబుద్ధి వక్రించింది. ఎన్నివి[illegible] హితోపదేశంచేసినా మోహోన్మత్తురాలయిన, ఆమెతలకెక్క[illegible]లేదు. ఇక చెయ్యవలసిన కర్తవ్యమేమిటి?

పోనీ ఈవిషయము నేనాన్నగారికిచెప్పి, వారిచేతనే ఆమెకు చెప్పించుకుంటే, అప్పుడీ స్త్రీబుద్ధి యేవిధంగా మారుతు

'చలం నాశీలం భగం చెయ్యడానికి నన్ను నిర్బంధం చేస్తున్నాడు !'

అని ఆమె కథను అడ్డంతిప్పి, నాన్నగారికి చెప్పిందంటే, వారు వెంటనే ఆవిషయమును నమ్ముతారు. అప్పుడు నాన్నగారికీ నాకూ గల బాంధవ్యం తెగిపోతుంది. వారిప్పుడు ఆమె ఏమిచెప్పినా విశ్వసించే స్థితిలో వున్నారు.

అయ్యో! భగవంతుడా! ఇప్పుడు నేను చెయ్యవలసిన కర్తవ్యాన్ని బోధించి నాకు దారిజూపు. ఏమయినా సరే, యీపాపకార్యాన్ని ప్రతిఘటించే ఆత్మబలాన్ని నాకు ప్రసాదించు—'

అని అతను స్నానానంతరం [illegible] ప్రార్థించుకొన్నాడు. ఇంతలో సుందరమ్మ తిరిగి అక్కడ ప్రత్యక్షమయింది. తువాలుతో తన చలాన్ని తుడవడానికి [illegible]

కాని, చలం ఆమెకా అవకాశము నియ్యలేదు.

౯

రాత్రి పన్నెండు గంటలకు పైగానే దాటివుంటుంది. చలం అంతవరకూ వరహాలమ్మను గురించి ఏమేమో తలపోసుకొని, ఆనాటి ప్రయాణం బడలికవల్ల అప్పుడే పడుకొని నిద్రపోయినాడు. రామన్న పంతులు కానాడు అయాసం మరింత ఎక్కువగా వుండడం వల్ల, అతడు ఒంటిమీద స్పృహలేకుండా పడుకొని వున్నాడు.

కాని—

సుందరమ్మ హృదయంలో ఏమాత్రందో భయంకరమయి తుఫాను చెలరేగి, ఆమెను అల్లకల్లోల పరుస్తూ వుంది.

'ఓనాటికంటే ఓనాడు చలం నాకళ్ళకు నవమన్మథమూర్తిలా గోచరిస్తున్నాడు. అతనిపొందును అనుభవించకుండా వుండడమెలాగు? నిర్బంధంవల్లనయినా ఆభాగ్యాన్ని నేననుభవించాలి—లేకపోతే, ఈనాహృదయం తేలికపడదు

ఇంతవరకూ అతను వరహాలమ్మమాట యెత్తలేదు. బహుశః అతడామె విషయమును మరచిపోయి వుంటాడు. తిరిగి యెప్పుడయినా ఆమె అతని కళ్ళబడిందంటే, అప్పుడతను నన్నే మరింత ఉదాసీనతను వహిస్తాడు

అతని అంగీకారమో, తృణీకారమో యీరాత్రితో తేలిపోవాలి! నాకోరికను నెరవేర్చనినాడతను మితిలేని చిక్కులకు లోనవుతాడని భయపెడతాను.

అప్పటికీ అతను అంగీకరించకపోతే—?

కంఠానికి ఉరిపోసుకొని, అతని పాదాలచెంతనే ప్రాణత్యాగం చేస్తానంటాను.

అనిఅంటూ లేచి

అతని మంచంమీదనే తానుకూడా కూర్చొని నిద్రలోవున్న అతని చెక్కిలను, తనమృదు హస్తాలతో తాకడం మొదలుపెట్టింది. అక్షణంలోనే అతను త్రుళ్ళిపడి లేచాడు. అక్కడి దీపకాంతిలో ఆమెముఖాన్ని చూశాడు. ఆనాడామె అతనికి అతిభయంకరంగా కనుపిస్తూవుంది.

'చిన్నీ—' అని కంపించేకంఠంతో ఒక పెద్దకేక వేశాడు.

ఆమె అతనినోటికి తనచేతి నడ్డంపెట్టి మెల్లిగా—

'చలం! నాహృదయతాపాన్ని కొంచం గమనించు, యిదివరకూ యిలాగే నాపొందును బోర్లచేసావు—నాఆశను నిరాశచేశావు. ఈ సారి అలా చెయ్యకు—'

అంటూ ఆమె తన చెక్కులను అతని చెక్కులకు తాకించబోగా, అతడామె ముఖాన్ని చేతులతో దూరంగా నెట్టేశాడు.

'ఇదిగో! చల! యిదినీకు మంచిపనిగాదు. అనవసరంగా నువ్వు అల్లరిపడకు—నన్నల్లరిపెట్టకు గలుసు చెయ్యకు'

'పిన్నీ! నాన్నగార్ని పిలవనా? తక్షణం నువ్వు నాగదిలోనుంచి వెళ్ళిపోతావా?

అని అతను తీక్షణంగా అడిగేటప్పటికి ఆమె గుండెలు భయంతో వేగంగా కొట్టుకొన్నాయి. వెంటనే ఆమె ధైర్యమును తెచ్చుకొని

'నాన్నగార్ని పిలుస్తావా! పిలు—ఈరోజుతో నువ్వో—నేనో సర్వనాశనమైపోవాలి!'

అని అంటూవుంటే ఆమెకళ్ళెర్రబడ్డాయి. ఆభయంకరరూపాన్ని అతను చూడలేక—

'పిన్నీ! పిన్నీ!' అన్నాడు.

'నాన్నగార్ని పిలుస్తే భయమనుకొన్నావా? పిలు—ఏం చేస్తానో!'

'ఏంచేస్తావు పిన్నీ!' అని అతడు డగ్గుత్తికతో అడగ్గా—

'ఈమాత్రపు స్త్రీబుద్ధని నువ్వూహించుకోలేవూ? తలకాయ నొప్పిగా వుందని నీగదిలోకి పిలిచి, నాశీలాన్ని భంగపరుపజూచావనీ అందుకు నేను అంగీకరించక పోవడంవల్ల, అల్లరిపెడుతున్నావనీ—చెబు తాను—పిలు మీనాన్నగార్ని పిల.'

అని ఆమె వికటంగా నవ్వడం మొదలుపెట్టింది.

అప్పుడామె అతనికొక భయంకర రాక్షసిలాగున కళ్ళకుగోచరమయిందిగాని, స్త్రీమూర్తిలాగున తనకగపడడంలేదు.

'పిన్నీ! పిన్నీ! అయ్యో! అంత అందమయిన నీముఖం యింతలోనే యిలా వికృతంగా మారిపోయిందేమిటే? నేనిక్కడ వుండలేను నన్ను బయటకు వెళ్ళిపోనియ్యి.'

అని నిద్దరపోతూవున్న తండ్రిని లేపాడు. ప్రక్క గదిలోనుంచి అతడు తండ్రిని లేపుతుండడమునువిని, సుందరమ్మ కంపించిపోయింది. అతడు తనదురంతాన్ని తండ్రితో చెప్పేస్తాడనే ఆమె భయపడింది.

ఇంతలో చలంయొక్క పిలుపుకు రామన్నపంతులు మేలుకొన్నాడు. తన చేరువలోనే ఒకచాప పరుచుకొని వున్న కొడుకుని చూచి ఆశ్చర్య పోయినాడు.

'అదేమిరా అబ్బాయీ! ఇక్కడికొచ్చి కిందపడుకొన్నా వెందుకూ?'

అని అడిగాడు.

'ఏమీలేదునాన్నా! లోపల ఉక్కగావుంది. అందుకనియిక్కడి కొచ్చి పడుకొన్నాను.'

అనిచలం తండ్రికి చెప్పినసమాధానమునాలకించి సుందరమ్మకు మనోవేగం కొంతతగ్గింది.

తిరిగి తండ్రీకొడుకులు మాటలాడు కోవడము ఆమెవింది—

'అయితే యిప్పుడు నన్నెందుకు లేపావూ?'

'ఆయాసం ఎలావుందో అడుగుదామని పిలిచానునాన్నా మందుపుచ్చుకొంటున్నావా?'

'ఏముందో! యేంలోకమో!'

'తగ్గడంలేదూ?'

'ఓరోజుకంటె ఓరోజు ఎక్కువై పోతూంది.'

'పోనీ ఏ మదరాసు లాంటి పట్నమయినా వెళ్ళి పెద్ద డాక్టర్ల [illegible] చూపించుకొంటేనో—'

అని అతడు క్రమంగా, తనకు సుందరమ్మవల్ల భయంపోతే! [illegible] తండ్రి నిద్దర తేలగొట్టేసి, మాటల్లోకి దింపాడు.

కొంతసేపు మాట్లాడుతూ పెద్దగు నిద్రపోయాను.

౧౦

చలం యిప్పుడొక శ్రీమంతుడయి సుఖ యిదీలాగున, సుమ్మం కదలడానికి వల్లగాదు— తమ కయిష్టులయినవారితో మాటలాడకూడదని తండ్రిగారి ఆజ్ఞ. అతడు గతరాత్రి జరిగిన విషయమునుగురించి తనలో తాను తలపోసుకొంటూ, కచ్చేరీసావిట్లో కూర్చున్నాడు.

'స్త్రీబుద్ధి యెంతకయినా తగును భర్తను కలిగివుండిన్నీకూడా, పుత్రసమానుడయిన వానితో యీఅవినీతి కార్యానికి పూనుకొన్న యీమెను శిక్షించేవారు లేరీలోకంలో. ఆమె లోకానికి కన్నుగప్పి, భర్తకు ద్రోహం తలపెట్టింది

నేను తనకు లొంగలేదన్న అక్కసుకొద్దీ నాచనువును మానిపించి యిక్కడకు రప్పించింది. అన్నము పున్నము, యెరుగని వరహాలమ్మపై కత్తికట్టి, నేనామె ముఖమయినా చూసే యోగ్యత లేకుండా చేసింది ఇదంతా చేసింది పిన్నే— సందేహంలేదు. నాన్నగారామెయొక్క దుశ్శీలమును తెలుసుకోలేక, పోయేరు.

నేను వ్యక్తిత్వమును కలిగివున్న మానవుడనై వుండిన్నీ— ఈఅపచారాన్ని అరికట్టలేక, తండ్రిగారి యందుండే గౌరవంకొద్దీ నేనీ యింటిబానిసనై పోయాను.

నేను తన్నివిధంగా మోసంజేసి, నిర్దాక్షిణ్యంగా, ఆమె కంటికయినా నేను ఇన్నాళ్ళనుంచి కనుపించకపోయినందున పావరహాలు హృదయం ఎంతగా క్షోభిస్తూవుందోగదా ! ఛీ ! నాలాంటి కఠినుడే ప్రపంచంలో వుండడు. ఆమె అహర్నిశాలు కష్టపడి, స్వయంగా కట్టుకొన్న యింట్లో అడుగుపెట్టడానికయినా నాకు యోగ్యత లేకపోయింది.

నేనిక్కడనుంచి రాజమండ్రి వెళ్ళిపోయేను, యెక్కడనుంచి చూచిందో - యెవ్వడు చూచిందో, పాప మామె నాబండి వెనకాల నురగలు గక్కుకొంటూ పరుగెత్తుకొనివస్తే, క్షణమాగి, ఆమెతో మాటలాడే సావకాశమయినా లేకపోయింది నాకు,మా,ప్రేమైక జీవుల నిద్దరనూ యీవిధంగా వేరుచేసినందుకు, తత్ఫలితాన్ని పిన్ని యెప్పుడనుభవిస్తుందో— నాన్నగారి కామెయొక్క దుశ్శీలము నెరుకపరచి, ఈకార్యాన్ని నేను ప్రతిఘటించాలి—— కాని ధైర్యంలేదు——'

అని చలం తనలో తాను తలపోసుకొంటూవున్న సమయంలో ఆయింటి నౌఖరు అప్పుడు అక్కడకు పరుగెత్తుకొంటూవచ్చి——

'బాబూ! బాబూ! మీరు గ్రామంలోవుండిన్నీ కూడా యిటువంటి అధర్మకార్యాన్ని జరగనిస్తున్నారా! అన్నాడు.''

౧౧

'ఏమిటిప్పుడూ! యేమిటి? ఇంతఖంగారుతో పరుగెత్తుకొచ్చా వెక్కడనుంచి?

అని చలం ఆదుర్దాగా అడిగాడు.

'అవరకాలమ్మ, తండ్రికలిసి ఆయిల్లు నెంతకష్టపడి కట్టుకొన్నారో మీకు తెలియనివిషయంగాదు—వారికి తలదాచుకోవడానికా పంచకప్పు యింకేమీ లేదు. ఆయిల్లిప్పుడు మీనాన్నగారు జప్తుచేయించి అమ్మిస్తున్నారు.

వెంటనే చలం కండువా వేసుకొని యీవలకొచ్చాడు

'ఏమిటిచలం! యెక్కడికీ ప్రయాణం? ఏమిరా వెధవా! అప్పు [illegible] మిగిలిపోయిందనా. యింతఖంగారుతో వచ్చావు!

బాకీవున్నప్పు డెవరయితేమాత్రం విడిచిపెడతారు! అంది సుందరమ్మ యువతిలకోచ్చి.

'పిన్నీ! యిదంతా నువ్వుచేసినకుట్ర—నాకు తెలుసు! నీదు శ్చీలాన్ని తెలుసుకోలేక, నాన్నగారు నీమాయలోపడి, నువ్వాడిం చినట్లల్లా ఆడుతున్నారు. నువ్వు నన్నుచేసిన నిర్బంధము—నీపాపపు కోరికతీరక, కక్షకొద్దీ చేస్తూన్నపనులు—యిప్పుడే నాన్నగారితో చెప్పి నిన్నేం చేయిస్తానో చూడు! కులటా!

అని అతిడామె వారిస్తూన్నప్పటికీ లెక్కచెయ్యకుండా ఆమె ను దూరంగా తోసిపారేసి, వెళ్ళిపోయినాడు. అప్పన్న, ఆనక తన నాఖరీవిషయం ఏమవుతుందో అనికూడా ఆలోచించకుండా, సంతో షంతో చలాన్ని అనుసరించాడు.

వారిద్దరూ పరుగుమీదనేవెళ్ళి సరయ్యయిల్లు చేరుకొన్నారు. అప్పుడక్కడ, పాతిక ముప్ఫయిమందిజనం గుమిగూడి వున్నారు. కోర్టుబంట్రోతులు—సరయ్య యింట్లోని, చెంబు ముంతి యువతిలకు సాయంబట్టి పారేస్తున్నారు. వరహాలు చేతిలోవున్న ఒకఫోటోను రామన్నపంతులు బలంగా లాగుతూవుంటే—

'అయ్యా! అయ్యా! పంతులుగారూ! ఇది నా ఆస్తి—నా దేవు డు—నావరం—యీ ఒక్కఫోటోను మాత్రముా నాకు విడిచిపెట్ట య్యండి ఇక నాకిదే జీవనం—''

అనిఆమె ఆఫోటోను లాగుతూవున్న పంతులుగారి కీయకుండా దానిని తినహృదయానికి హత్తుకొని, గోలు, గోలున యేడుస్తూ ప్రార్థి స్తూవుంటే—

'ఛీ! పాడుముండా! నాకొడుకు ఫోటోమీద నీకేమధికార ముందీ? మా సుందరమ్మ చెప్పినదంతా యదార్థమేనని నాకిప్పుడు తెలి సింది—విడు—మా చలంఫోటోను తిక్షణం విడిచిపెట్టు—ఉండవానికి

పంచేలేకుండా పోతూవుంటే, ఈఫొటో ముక్కకోసం యేడుస్తా వెందుకూ?'

అని రామన్నపంతులు తిరిగి ఆమెచేతుల్లోని చలంఫొటోను బలంగా లాగుతూన్న సమయంలో, చలం అక్కడికి పులి తోసుకొని వచ్చి, జరుగుతూవున్న విషయమును వెంటనే గ్రహించాడు. అప్పటికి యిల్లా జప్తుచెయ్యడం పూర్తి అయింది. సరయ్య, కూచూరు, కట్టుగుడ్డలతో యివతల నిలుచున్నారు. రామన్నపంతులు వరహాలమ్మ చేతుల్లోవున్నా ఫొటోనుగుంచి యింకా పేచీ పడుతున్నాడు.

భగవంతుడిలాగ, ఆక్షణంలో అక్కడ అవతరించిన చలాన్ని చూడగానే, వరహాలమ్మకు పోయిన ప్రాణాలు తిరిగి లేచివచ్చాయి. ఆమె వెంటనే రామన్నపంతులు పాదాలమీదనుంచిలేచి చలం పాదాలమీదపడి గట్టిగా పట్టుకొని——

'రక్షించండీ——మీరే యిప్పుడునన్ను రక్షించాలి——'

అని యేడుస్తూవుంటే, చలం తనకళ్ళంట ప్రవహింపబోయే వెడికన్నీటి ప్రవాహాన్ని ఆపుకొన్నాడు.

'చలం! ఆమెయిడను ముట్టుకోకు. అసలు నువ్విక్కడికెందుకొచ్చావు? గుమ్మం కదలడానికి వల్లగాదని చెప్పానుగా!'

అని రామన్నపంతులుగారు తీక్షణంగా అంటే చలం ఉద్రేకాన్ని ఆపుకోలేక పోయినాడు.

'నాన్నగారూ! కులటఅయిన అపిన్నమాటలువిని మీరు కొడుకునని అయినా ఆలోచించకుండా, మితిమీరిన కోపముతో నన్ను వెళ్ళగొట్టారు. చివరకు ఈనిరుపేదల కుటీరాన్ని కూడా పశించేసుకొని, ఏం పట్టుకుపోదామని?

నేను అసత్యమాడేవాణ్ణి కానని మీకు నమ్మకముంటే—భగవంతుడి సాక్షిగా చెబుతున్నాను—వినండి——

మీరింతకాలంనుంచీ, భార్యఅనీ—మహా పతివ్రతఅనీ అనుకొంటూవున్న పిన్ని కులట—నీచురాలు - నేను క్రిందటిసారి శలవలకు యింటికివచ్చింది మొదలుకొని, ఈనాటివరకూ, తన కామవాంఛను తీర్చవలసిందని, నన్నెన్నివిధాల నిర్బంధం చేస్తూవుందో మీకు తెలియదు—

ఈవిషయమును వెంటనే మీతో చెబితే సంసారానికి ఎచ్ఛిత్తి కలుగుతుందని ఆలోచించి, ఈవిషయాన్ని యింతవరకూ కూడా మనసులోనే వుంచుకొన్నాను కాని, మీరామెయెందుండే తీపిక్రొద్దీ—నన్ను పాడుచేసిందే చాలక, ఈచిరుపేదల్నికూడా, హింసలు పెడుతున్నారుగాబట్టి యింకెకూ కారకురాలయిన పిన్నియొక్క అత్యాచారాన్ని మనసులోయిక వుంచుకోలేక పోయాను.

ఆమె నాయుందుండే మోహమును విడిచిపెట్టలేక—చదువును మానిపించి, తనయింటి కుక్కలాగున, కట్టిపెట్టింది. గతరాత్రికి రాత్రి మీ రాయాసంతో బాధపడుతున్నారని అయినా ఆలోచించకుండా, నేనుపడుకొన్న గదిలోకొచ్చి, సిగ్గువిడిచి, నన్ను నిర్బంధంచేసిఅయినా, తన తుచ్ఛపువాంఛను తీర్చుకోవాలని చూచింది, నేనప్పుడు సాహసంతో ఆమెబారినుంచి తప్పించుకొని మీరున్నదగ్గిరకొచ్చి చాపమీద పడుకొన్నాను.

ఆతరవాత మీరు తిరిగి పిన్నివున్న గదిలోనికి వెళ్ళాగు—జ్ఞాపకం తెచ్చుకోండి. నేనుపడుకొనే గదిలో ఆమె వుండడమునుచూచి మీ రాశ్చర్యపోయారు.

'కడుపులో పోటురాగా, యూకలిప్టస్ ఆయిలుకోసం యిక్కడకొచ్చి, పడిపోయాను.'

అని అరంకులాడి పలికిన బొంకును మీరువిన్నారు. మీరు నాపలుకులులను విశ్వసించినా, విశ్వసించకపోయినా నాకు విచారం లేదు——కాని, నావల్ల వంశానికి అపకీర్తి వస్తుందని భయపడిన మీరు

మీ యిల్లాలిమూలంగా మాత్రం అటువంటి అపఖ్యాతి రాకుండా కాపాడుకోండి. యిక నేనుమాత్రం ఆగుమ్మం తొక్కను—ఆమెముఖంచూడను. ప్రేమయిక మూర్తి అయిన ఈవరహాలుతో—నాయిచ్ఛానుసారంపోతాను. తిండి లేకపోతే, మలమలమాడి, ఆమెతోనే చచ్చిపోతాను—"

అని తీవ్రంగా చెబుతూన్న కొడుకుమాటల నాలకించిన రామన్నపంతులు తెల్లబోయి, శిలాప్రతిమ అయిపోయినాడు. అతని నోటంట ఒక్కమాటఅయినా రాలేదు. అక్కడివారందరూ మరింత ఆశ్చర్య పోయినారు—పుట్టిన తరవాత చలం ఎన్నడూ అసత్యము పలుకలేదని, రామన్నపంతు లెరుగును దానికితోడు, సుందరమ్మ గతరాత్రి చేసిన కార్యము—చెప్పినమాటలు అతనికి జ్ఞాపకమున్నాయి. అయినప్పటికీ అతని కామెయందు పూరాగా అవిశ్వాసం కలుగలేక పోయింది

కొడుకు వరహాలమ్మ విషయంలో గనపరస్తూన్న ప్రేమనుమాత్రమతడు సహించుకోలేక పోయినాడు—

'చలం! నువ్వీమాట లెవ్వరితో చెబున్నావో బాగా గ్రహించుకో—నువ్వు చెప్పినట్లుగానే చేసిననాడు సర్వవిధాలా భ్రష్టుడవై పోతావు—మర్యాదగా యింటికి నడు—'

అని అతడు చలాన్ని గద్దించాడు.

'మీరిక భయపెట్టి లాభంలేదు—నేనిక భ్రష్టుణ్ణయిపోయినా, మరేమయిపోయినా విచారించను—వరహాలు నన్ను నమ్మిన ప్రేమమూర్తి. నేనామెను ద్రోహంచేస్తే భగవంతుడు మెచ్చడు. వరహాలూ—నరయ్యా! పదండి—మనమిక యిచ్ఛాజీవులం—ఈసామా[illegible]ని ఏ సాంఘికశక్తులూ మనలను వేరుచెయ్యలేదు—'

అని చలం వరహాలమ్మను నొకచేత్తోనూ, వృద్ధుడైన నరయ్య[illegible] పట్టుకొని, అక్కడినుండి తొలగించుకొని. [illegible]

వెళ్ళిపోయినాడు అక్కడివారందరూ సోద్యం చూస్తున్నారే గాని ఒక్కరూ, కిక్కురు మనలేదు. రామన్న పంతులు, కొడుకు వరహాలమ్మతో ఉన్మత్తుడై వెళ్ళిపోతూవుంటె గుడ్లువిడిచిపెట్టి చూడడంకంటె యింకేమీ చెయ్యలేక పోయినాడు.

వారు కంటికగుపించేవరకూ మాత్రం చూశాడు. అనంతరం చలం, వరహాలమ్మతోనూ, చెయ్యీ చెయ్యీ కలుపుకొని, పొలాలు–పంటకాలువలు–యిటుక గుట్టలు–అన్నిదాటి అదృశ్యమైపోయినాడు–రామన్నపంతులింకా ఆ దెసకే పిచ్చివాడిలాగున చూస్తుండగా–యింతలో ఒకవ్యక్తి పరుగు పరుగువచ్చి—

'బాబయ్యా! బాబయ్యా! మనయింటికి నిప్పంటుకొంది–రండి. రండి—'

అని హెచ్చరించాడు రామన్న పంతులుతోపాటు, అక్కడున్న జనమందరూకూడా, ఆ యింటివయిపు పరుగులెత్తారు. పెళా పెళార్భటులతో రామన్నపంతులుగారి రెండుమండువాల పెద్దలోగిలి, అప్పటికప్పుడే చాలవరకూ పరశురామప్రీతి అయిపోయింది.

అందరూ కావిళ్ళతో నీళ్ళు– తట్టలతో యిసుకపోసి, ఆకాశాన్నంటే మంటలను కొంతసేపటికి చల్లార్చగలిగారు.

'సుందరమ్మ– ఏదీ, యెక్కడా కనుపించలేదే– ఆమంటల్లో పడి కాలిపోయిందో యేమో, చూడండి– చూడండి—'

అని తొందరపడుతూ, రామన్నపంతులు, అతనితో మరో వందమంది జనము– కాలి– చల్లారిన ఆయింటిలోకి వెళ్ళి, నాలుగు వయిపులా పరీక్షించిచూడగా, అతడు ఊహించిన విషయం అక్షరాలా జరిగింది. ఆ కొంపంతా యింకా కిరసనాయిలుకంపు కొడుతూనే వుంది ఒకమూల సుందరమ్మ శవం యింకా కాలుతూనేవుంది— దానిని చల్లార్చి పరీక్ష చేసినవారు—

స్త్రీ బుద్ధి

'ఈమె ఒంటినిండా కిరసనాయిలుగుడ్డలు చుట్టుకొని, స్వయముగా తనకు తానే, నిప్పంటించుకొని, ప్రాణాలు కాల్చుకుంది– ఎంత ముండి చావూ!' అన్నారు.

రామన్న పంతులుకీ ప్రపంచమంతా అంధకారమయంగానూ, నగంవరకూ కాలివున్న సుందరమ్మ కళేబర ముకభయంకర కాళీ రూపంలాగనూ, గోచరమయింది–అతడు చూడలేక, కళ్ళు మూసుకొని– "స్త్రీబుద్ధి" అని, నిలుచున్న చోటులోనే కూలబడ్డాడు!

సమాప్తం.

